నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

శనివారం 20 జనవరి 2024 : పేజీలు 12


## వింత వ్యాధితో ఆవులు మృతి... నిరసనకు దిగిన రైతులు



**రామాపురం మేజర్ న్యూస్:** గత నాలుగు రోజుల నుంచి రాచపల్లి గ్రామంలో 15 ఆవులు మృతి చెందడంతో ఆవుల యజమానులు శుక్రవారం మండల కేంద్రమైన రామాపురంలోని మూడు రోడ్ల కూడలిలో మృతి చెందిన ఆవులతో నిరసనకు దిగారు మండలంలోని రాచపల్లి గ్రామము వెంకట సుబ్బారెడ్డికి చెందిన నాలుగు ఆవులు, ప్రసాద్ రెడ్డికి చెందిన నాలుగుఆవులు, అమృత నాయుడు చెందిన ఆవులు మొత్తం సుమారు 15 ఆవులు గత నాలుగు రోజుల నుంచి వరుసుగా మృతి చెందడంతో రైతులు శుక్రవారం మృతి చెందిన ఆవుతో మండల కేంద్రమైన రామాపురం లోని మూడు రోడ్ల కూడలిలో నిరసనకు దిగారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మృతి చెందిన ఆవులు ఏ కారణంతో మృతి చెందుతున్నాయో తెలియడం లేదని ఒక్కొక్క ఆ విలువ 50 వేల నుంచి 60 వేల వరకు ఉంటుందని మొత్తం రైతులు 10 లక్షల వరకు నష్టం వాటిల్లుంటుందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనకు దిగిన రైతులను స్థానిక ఎస్సై నిరసనను మిగతా 2లో

# హూకిల్డ్ బాబాయ్.. జగన్

## -అరాచక పాలనకు అంతమందిస్తాం

- రాయలసీమను రతనాల సీమ చేస్తా

-పులివెందులో టిడిపి గెలుస్తుంది -పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

-కమలాపురంలో టిడిపి పిలుస్తుంది రా కదలిరా చంద్రబాబు నాయుడు..

-పసుపుమయమైన కమలాపురం ...

వివరాలు 2లో



కమలాపురంలో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు



కమలాపురంలో తెదెపా నిర్వహించిన టిడిపి పిలుస్తుంది రా కదలిరా సభకు హాజరైన అశేషజనవాహిని



టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబ్రాబునాయుడుని గజమాలతో సత్కరిస్తున్న టిడిపి నాయకులు

## గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా అందేలా తగిన చర్యలు తీసుకోండి

### -ఓటర్ల జాబితా పరిశీలకులు మురళీధర్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా అందేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు మురళీధర్ రెడ్డి ఐఏఎస్ సూచించారు. శుక్రవారం స్థానిక రాయచోటి కలెక్టరేట్లో అన్నమయ్య జిల్లాకు ఓటర్ల జాబితా పరిశీలకులుగా నియమింపబడిన మురళీధర్ రెడ్డ్ ముసాయిదా ఓటర్ల జాబితా 2024 పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నమయ్య జిల్లా ఓటర్ల జాబితాలో ఉన్న వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటర్ల జాబితా పరిశీలకులకు వివరించారు. జిల్లాలో మొత్తం 1607 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి సగటున 845 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 2011 జనాభా ప్రకారం ఈపీ రేషియో 688 ఉందని, 2024 ముసాయిదా జాబితా ప్రకారం, జనవరి 12వ తేదీ నాటికి ఈపీ రేషియో 690 ఉన్నట్లుగా తెలిపారు. స్త్రీ పురుష నిష్పత్తి, జిల్లాలో 1035 ఉందని, రాజంపేటలో అత్యధికంగా 1050 ఉన్నట్లుగా ఈ సందర్భంగా తెలియజేశారు. 18 నుంచి 19 సంవత్సరాల వయసు గల ఓటర్లు దాదాపు 32 వేల మంది ఉన్నట్లుగా తెలియజేశారు. సర్వీస్ ఓటర్ల గురించి వివరిస్తూ జిల్లాలో 1306 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లుగా తెలిపారు. మిగతా 2లో



## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు వేగవంతం చేయండి

### -జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్

**కడప, మేజర్‌న్యూస్:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలునందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్ల పురోగతిపై డిఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ కృష్ణారావులతో కలసి అన్నిశాఖల అధికారు లతో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమానికి అవసరమైనఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయని ఆరా తీయగా శుక్రవారం ఉదయం వెళ్లి గ్రౌండ్‌ను పరిశీలించి ఏర్పాట్లకు ప్రణాళికలను రూపొందించుకున్నామని ఈమేరకు పనులు మొదలు పెడతామని అధికారులు తెలిపారు. అలాగే శకటాలను ఏవిధంగా ఏర్పాటు చేస్తున్నారని, యాక్షన్ ప్లాన్ పై వివరించాలని జేసీ అడుగగా తాము యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని శకటాల ఏర్పాటుకుచర్యలు తీసుకుంటున్నామని సంబంధితశాఖ అధికారులు వివరించారు. స్టాళ్ళను ఆకర్షణీయంగా, వినుత్నంగా ఏర్పాటు చేయాలన్నారు. వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డ్వామా, డిఆర్డీఏ, ఐసీడీఎస్ పీడీలు యదుభూషన్ రెడ్డి, ఆనందనాయక్, శ్రీలక్ష్మి, సిపివో వెంకటరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, గృహనిర్మాణ శాఖ పీడి కృష్ణయ్య, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసిన సయ్యద్ మెహతా బేగం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్థంతి సందర్భంగా గురువారం ముక్కా రూపానందరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న శుభ తరుణంలో రాజంపేట పార్లమెంటు నిర్వాహక సభ్యులు సయ్యద్ మెహతా బేగం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో కలసి రైల్వే కోడూరు నియోజకవర్గం లో జరుగుతున్న పరిణామాలుపై చర్చించినట్లు ఆమె తెలిపారు. ముక్కా రూపానందరెడ్డి చేరిన నేపథ్యంలో ఇరవై సంవత్సరాల తర్వాత కోడూరు నియోజకవర్గానికి మంచి రోజులు రాబోతున్నాయని, గెలుపునకు అవకాశాలు మెండుగా ఉన్నాయని సయ్యద్ మెహతా బేగం అన్నారు. ఈ కార్యక్రమంలో రూపానందరెడ్డి తో పాటు దాదాపు ఐదు వాహనాలు తో ఐదు మండలాలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు అభిమానులు తండోపతండాలుగా తమ అనుచరులతో మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరారు. సందర్భంగా రైల్వే కోడూరు టిడిపి నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అనుచర గణంతో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.

## అధికారులు జర జాగ్రత్త అధికార పార్టీ నాయకుల మాటలువిని బలి పశువులు కాకండి.!



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాపీలేరు తిరుపతి పార్లమెంట్ఉప ఎన్నికల్లో అధికార పార్టీ మంత్రులు,ఎమ్మెల్లేలు ఆనాడు ఉమ్మడిచిత్తూరు జిల్లా వ్యాప్తంగా తీర్థయాత్రలపేరుతో ప్రజలు, మహిళల్ని తిరుపతికి తరలించి దొంగ ఓట్లువేసి డాక్టర్ గురుమూర్తి తిరుపతి ఎంపీను గెలిపించారని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిఆరోపించారు. ఆయన పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ అధికారులు సైతం అధికార పార్టీ నాయకుల మాటలకు తలొగ్గి తప్పు చేశారని,నేడు తప్పు చేశారని ఎలక్షన్ కమీషన్ తేల్చడంతో సస్పెన్షన్ కు గురయ్యారని అన్నారు. ఎలక్షన్ కమీషన్ అధికారులపై నమ్మకంతో ఎన్నికల విధులు అప్పగిస్తే లాగిన్ లోకి చొరబడి మార్పులు,చేర్పులు చేసి దొంగ ఐడి లు, దొంగ ఓట్లుచేర్చి నేడు ఉద్యోగం నుండి సస్పెన్షన్,అవమానం కావడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీ మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్లేలు మాట విని తమ పరిధికి మించి తప్పుచేశారని ఆరోపించారు. తప్పు చేసిన ఏ స్థాయి అధికారైనా రేపు అవమానం కాక తప్పదని హెచ్చరించారు. కాబట్టి నష్టపోయేది అధికారులే తప్పు చేసిన నాయకులు తప్పించుకొంటారు. కానీ బాధ్యత గల అధికారులు ఎవరూ తప్పించు కోలేరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తప్పు చేసిన వారిని వదిలిపెట్టే పరిస్థితి ఉండదని అన్నారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారం హీరో షో రూమ్ సమీపంలో వందేమాతరం టీం ఆధ్వర్యంలో 7వ సారి "లయన్స్ కంటి హాస్పిటల్ "వారిచే డాక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఉచిత కంటి పరీక్షలు చేయడంతో పాటు కంటి అద్దాలను పంపిణీ చేశారు. మండల పరిధిలో పేద ప్రజలు ఎక్కువగా ఉండటంతో కంటి పరీక్షలు చేయించుకునేందుకు లబ్ధిదారులు క్యూ కట్టారు. మొత్తం 100 మందికి కంటి పరీక్షలు చేసి వారిలో 30 మందికి కండ్ల అద్దాలు మరియు మందులు పంపిణీ చేశారు. అదే విధంగా కంటి శస్త్రచికిత్సలకు 25 మందిని రిఫర్ చేసినట్లు డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వందేమాతరం టీం సభ్యులు..బాలక్రిష్ణ,సంకు వెంకటరమణ,బాగేపల్లి అశోక్,బక్కసం నవీన్,విశ్వనాథ్,శ్రీనాథ్,సుబ్బయ్య, మరియు టీం సభ్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించండి

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాపీలేరు వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలు పాటించి, ప్రయాణంలో పలు జాగ్రత్తలు తీసుకొని వాహనాలు నడపాలని,పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఆయన శుక్రవారం పీలేరు పట్టణంలోని కడప రోడ్డు మార్గంలో పలు వాహనాల చోదకులు తీసుకోనున్న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనానికి వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు అతికించారు. అదేవిధంగా వాహన దారులు వేగం తగ్గించి వాహనాలు నడిపితే ప్రమాదాలను నివారించ వచ్చునని వేగం ప్రామాదానికి కారణం అవుతుందని,వేగం పనికిరానిది, ప్రాణం తిరిగి రానిది అన్న నియమాలు పాటించాలని అన్నారు. చోదకులు వృత్తి రిత్యా యూనిఫామ్,లైసెన్స్,వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్, కానిస్టేబుల్ నాగేంద్ర నాయక్, రవికుమార్ హోమ్ గార్డ్స్ శివ, సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వింత వ్యాధితో ఆవులు మృతి... నిరసనకు దిగిన రైతులు

**(మొదటి పేజీ తరువాయి)**విరమింపజేసి సమస్యను తొందర్లో పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక పశు వైద్యాధికారులకు విషయం విన్నవించిగా వారు విటమిన్ల లోపంతో మృతి చెందుతున్నట్లు తెలిపారు. శనివారం రాచపల్లి గ్రామంలో పశు సంవర్ధక డిడి మాల కొండయ్య ఏడి బెనర్జీ రామపురం మండలం పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డిలు వెంటనే ఆ గ్రామంలో పర్యటించి పశువులు అవి సంచరించు ప్రదేశము మరణానికి సంబంధించిన విషయాలు పరిశీలిస్తామన్నారు. మృతి చెందిన ఆవుకు శనివారం పోస్టుమార్టం నిర్వహించి వ్యాధికి సంబంధించిన ఆధారాలను కనుగొంటామని పశువైద్యాధికారులు తెలిపారు.

## ఓటర్ల జాబితా అందేలా తగిన చర్యలు తీసుకోండి

**(మొదటి పేజీ తరువాయి)**రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటికి సంబంధించిన నివేదికలను ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించామని ఓటర్ల జాబితా పరిశీలకులకు వివరించారు. అనంతరం ఎన్నికల జాబితా పరిశీలకులు మురళీధర్ రెడ్డి ఐఏఎస్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీ సంతృప్తికరంగా ఉందని, ఎన్నికల సంఘం అనుమతి వచ్చిన తరువాత గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా కాపీలను ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, మదనపల్లి రాయచోటి ఆర్డీవోలు మురళి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# హుకిల్డ్ బాబాయ్.. జగన్

**-అరాచక పాలనకు అంతమందిస్తాం - రాయలసీమను రతనాల సీమ చేస్తా**

**-పులివెందులో టిడిపి గెలుస్తుంది -పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం**

**-కమలాపురంలో టిడిపి పిలుస్తుంది రా కదలిరా చంద్రబాబు నాయుడు..**

**కమలాపురం మేజర్ న్యూస్:** అరాచక పాలనకు అంతం మందించే రోజులు దగ్గర పడ్డాయని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం కడప జిల్లా నియోజకవర్గ కేంద్రమైన కమలాపురంలో తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా కదలిరా కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పులివెందుల లోనే ప్రజలు వైసిపిని నిలదీసే పరిస్థితి వచ్చిందన్నారు. నా జీవితంలో చూడని స్పందనను కమలాపురం సభలో చూస్తున్నానని ఉత్తేజపరిచారు. మధ్యమధ్యలో చలోక్తులు విసురుతూ తన ప్రసంగంతో ప్రజలను ఆకట్టుకున్నారు. బాబాయ్‌ని చంపింది ఎవరు జగన్ అని ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో మలుపుల మీద మలుపులు తిరుగుతోంది అన్నారు. వివేకానంద రెడ్డిని దారుణంగా చంపారని గుండెపోటుతో చనిపోయాడని ఆ తర్వాత రక్త వాంతులు అన్నారు పోస్టుమార్టం వద్దన్నారు. సొంత కూతురు అల్లుడిని ఈ కేసులో ఇరికించాలని చూశారు. ఈ కేసులో నిందితుడుగా ఉన్న ఎంపీ మీ ముందర తిరుగుతున్నాడు అన్నారు. జగనన్న బాణం ఇప్పుడు రివర్స్‌లో వస్తుందని చమత్కరించారు ఎన్నికలకు ముందు మద్యపానం నిషేధిస్తామని చెప్పి ఇప్పుడు మద్యం ధరలకు రెక్కలు వచ్చాయని తెలిపారు జలగన్న భూ సర్వే చేస్తున్నారని మీ భూమి వేరొకరికి పోతుంది అందుకోసం లోప భూయిష్టమైన చట్టం తెచ్చారని విమర్శించారు సిబిఐ పైనే కేసులు పెట్టారు రేపు పోలీసులు పైన కూడా కేసులు పెడతారు జాగ్రత్త వహించాలని సూచించారు. మిమ్మల్ని నన్ను చంపిన ఈ రాష్ట్రంలో దిక్కు లేదని కడప గడ్డమీద అడుగుతున్న జగన్ సమాధానం చెప్పాలని కోరారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టావు కడప స్టీల్ ప్లాంట్ వచ్చిందన్నావ్ ఇంతవరకు స్టీల్ ప్లాంటుకు దిక్కు లేదన్నారు. నేను కూడా రాయలసీమ బిడ్డనే పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాను అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చి దిద్దుతానన్నారు తెలుగు ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని తెలిపారు బ్రహ్మ సాగర్ తెలుగు గంగ ప్రాజెక్టులు ఎన్టీఆర్ తోనే సాధ్యమైందని గుర్తు చేశారు జమ్మలమడుగు ఎమ్మెల్యే పేరు డాక్టరే కానీ వాటాల ఎమ్మెల్యే అన్నారు పొద్దుటూరు ఎమ్మెల్యే వెడ్డింగ్ ఎమ్మెల్యే బీసీ నేతను పొట్టన పెట్టుకున్నారన్నారు కర్ణాటక డీజిల్‌లే అమ్మాలి వేరేవాళ్లు అమ్ముతే కేసులు పెడతారు కమలాపురం ఎమ్మెల్యే లంచాల వాసులలో కింగ్ అని అన్నారు మీరు తిన్నది వడ్డీతో సహా కకిస్తానని చెప్పారు గండికోట ప్రాజెక్టు బాధితులకు న్యాయం చేస్తామని చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు టిడిపి జనసేన నాయకులు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కదంతొక్కాలని పిలుపునిచ్చారు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అశేష జనవాహిని తరలి వచ్చారు. పుత్తా యువ నాయకులు కృష్ణ చైతన్య రెడ్డి, లక్ష్మిరెడ్డిలు ఈ బహిరంగ సభకు వచ్చిన యువకులు ప్రజలను ఉత్సాహపరిచారు. కడప పార్లమెంటు స్థాయిలో జరిగిన ఈ బహిరంగ సభలో ఆయా నియోజకవర్గాల ఇంచార్జీలు పుట్ట సుధాకర్ యాదవ్, బీటెక్ రవి, డాక్టర్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, కడప నియోజకవర్గ టిడిపి మాజీ ఇంచార్జ్ అమీర్ బాబు, భూపేష్ రెడ్డి, విజయమ్మ కడప పార్లమెంటు అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి టిడిపి నేత సురేష్ నాయుడు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి రాష్ట్ర టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి హరిప్రసాద్ ఖాదర్ బాషా జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాసులు, కమలాపురం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి, ఐటీడీపీ, తెలుగు యువత, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీలు తదితరులతో పాటు టిడిపి నేతలు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు..

# బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాన్ని సాగనంపాలి

**చిన్నమండెం మేజర్ న్యూస్:** మండలం జయహో బీసీ సభను కేసాపురం గ్రామంలోని దేవాలంపేట నందు గల రాజంపేట పార్లమెంట్ టీడీపీ బిసి సంఘం ప్రధాన కార్యదర్శి అలాగాని రెడ్డప్ప గారి ఆవరణములో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి పార్లమెంటు బీసీ నాయకులు మండల బీసీ నాయకులు నియోజకవర్గ బీసీ నాయకులు హాజరైనారు అన్ని వెనుకబడిన కులాల నుండి వ్యక్తులు హాజరయ్యి తమ తమ సమస్యలను తెలియజేస్తూ మరియు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీలపై చూపుతున్న వివక్షను మరియు చేసిన హత్యలను పెట్టిన కేసులు గురించి ప్రసంగించినారు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశ ప్రభుత్వం 1983లో ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టిడిపి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన స్వేచ్ఛను పదవులను మరియు ఏ కులమునకు కావలసిన పనిముట్లు అందజేయడంలోనూ సబ్సిడీ 2000 మంజూరు చేయడంలోనూ బీసీల ఆత్మగౌరవాన్ని నిలుపుకొని విధంగా పరిపాలించిందని బ్రిటిష్ వారికాలం నుండి అడగదొక్కబడిన బీసీల యొక్క ఆత్మ గౌరవాన్ని కాపాడి వారికి పెద్దపీట వేసి రాజకీయ పదవులుగాని ఉద్యోగాలు గాని కల్పించి మన గౌరవాన్ని కాపాడందని పాల్గొన్న ప్రతి ఒక్క ప్రసంగించారు మరియు ఈసారి అనగా 2024 సార్వత్రిక ఎన్నికలలో మనలో మనకు ఎన్ని విభేదాలు ఉన్నా పల్లెల్లో రాజకీయ వర్గాలు ఉన్నా గ్రూపులో ఉన్న అందరము కలిసి సైకిల్ గుర్తుకే ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని లేనియెడల మనకు మనుగడే లేదని ప్రసంగించారు ఈకార్యక్రమం మొత్తం రాయచుట్టి నియోజకవర్గం ఇంచార్ టిడిపి ఇన్చార్జ్ శ్రీ రమేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించినామని రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు.



## బోడు తిప్పనపాడు గ్రామంలో 30 కుటుంబాలు టిడిపిలో చేరిక



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని పెద్దముడియం మండలంలోని బోడి తిప్పనపాడు గ్రామంలో 30 కుటుంబాలను తెలుగుదేశం పార్టీలోకి టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భూమేష్ రెడ్డి సమక్షంలో చేరారు పార్టీలోచేరిన వారు మాధవరెడ్డి నరాల రామసుబ్బారెడ్డి బాలరాజు వెంకట్రాముడు హుస్సేన్‌వల్లి శ్రీనివాసులు తదితరులు చేరారు అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని భూపేష్ రెడ్డి తెలిపారు వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్టాలనుచూసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మినీ ప్లాన్టోను విడుదల చేసి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకునికి జయచంద్ర రెడ్డి పరామర్శ



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి నాయకుడు దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్ రెడ్డి శుక్రవారం నియోజకవర్గంలోని పిటిఎం మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ, ములకలచెరువు మాజీ మార్కెట్ ఛైర్మన్ బూర్లపల్లి కృష్ణరెడ్డి అనారోగ్యంతో కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని సెయింట్ జాన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి సిబ్బందితో అతని ఆరోగ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఆసుపత్రి వద్ద కృష్ణారెడ్డి కుమారుడు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మరియు కుటుంబ సభ్యులను కృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకుని వారికి ధైర్యం నింపారు. కృష్ణారెడ్డి సుదీర్ఘమైన తన రాజకీయ ప్రస్థానం టీడీపీ నుంచే ప్రారంభమై పార్టీలోనా ప్రభుత్వంలోన అనేకమైన కీలక పదవులు చేపట్టి ప్రజాసేవలో మంచి పేరు ప్రతిష్టల సంపాదించుకున్న అయన త్వరితగతన కోలుకోవాలని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా మనమందు ఉండి మనకు మార్గ దర్శిగా నిలవాలని టిడిపి నాయకుడు జయచంద్ర రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే



**రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్‌అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రైల్వే కోడూరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు వేలాదిమంది ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైల్వే కోడూరు నుంచి వాహనాలుతో డాక్టర్ సాహెబ్ బి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విజయవాడ కు చేరుకున్నారు. విజయవాడ నడిబొడ్డున విశాలమైన ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ 206 అడుగుల విగ్రహావిష్కరణకు లక్షలాది మంది అభిమానులు మధ్యలో ఆవిష్కరించడం ఒక గొప్పచారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. రైల్వే కోడూరు నుండి కొరముట్ల శ్రీనివాసులు తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేల కొలదిగా ఆయన వెంట సాగారు.

## కుల గణన సర్వే పై ఎంపీడీవో తనిఖీ

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని 21 పంచాయతీలలో శుక్రవారం కుల గణన కార్యక్రమం ఊపందుకున్నట్లు ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమ నిర్వహణపై మండలంలో సుడిగాలి పర్యటన చేసి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. కులగణన కార్యక్రమం నిష్పక్షపాతంగా ప్రతి గ్రామంలో ప్రతి గడపలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పూర్తిచేయాలని సూచించారు. కుల గణనలో పంచాయతీ కార్యదర్శి కీలకంగా వ్యవహరించాలని ఎలాంటి పొరపాట్లు జరిగిన మీరే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పలు పంచాయతీలలో జరుగుతున్న కులగణన సర్వేపై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏవో ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ అధికారి వివేకానంద తదితరులు పాల్గొన్నారు.



## పశువైద్య సేవలు గ్రామస్థాయిలో పూర్తి అందుబాటులోకి రావాలి

**-జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి**
**-ఈక్రాప్ పంట నమోదు గడువులోగా పూర్తి చేయాలి**
**-జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో పశువైద్య సేవలు గ్రామస్థాయిలో పూర్తి అందుబాటులోకి రావాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండల ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ప్రతి గ్రామంలో పశు వైద్య సేవలు రైతులకు అందుబాటులోకి రావాలన్నారు. క్షేత్రస్థాయిలో మండల పశు వైద్యాధికారులు, గ్రామస్థాయి అధికారులు పశువైద్య శాఖ యందు అమలవుతున్న పథకాల గురించి రైతులకు తెలియజేసి అధికారులు వారికి అందుబాటులో ఉండాలన్నారు. రబీ 2023 -24, ఈపట నమోదుకు సంబంధించి ఇప్పటివరకు 90 శాతం పూర్తి చేయడం జరిగిందని ఫిబ్రవరి 15వ తేదీ ఈ పంట నమోదుకు చివరి తేదీ కావున పంటలు సాగు చేసే రైతులందరూ రైతు భరోసా కేంద్రాలలో ఈ పంట నమోదు 100% పూర్తి చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ...జిల్లాలో వ్యవసాయం 26238 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణం కాగా ఇప్పటివరకు 8960 హెక్టార్లు సాగు చేశారని సాగు చేసిన పంటలన్నింటినీ ఈ పంటలో గడువులోగా నమోదయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 16014 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులందరికీ ఎరువులు పంపిణీ చేయాలన్నారు. ఎక్కడ ఎరువుల కొరత లేదన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాల గురించి వారికి తెలియజేసి రైతులందరూ సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అమలవుతున్న పండ్లతోటల విస్తీర్ణాన్ని తగ్గించి ఇతర పండ్లతోటలైన ఖర్జూరం, సీతాఫలం, జామ, వంటి పంటలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధి హామీ పథకం అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు రవిరాజు, పశు సంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిళ్లై, వివిధ శాఖల జిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త అని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నాగరాజు తెలిపారు. స్థానిక కొర్రపాడు రోడ్డు లోని వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో యోగి వేమన జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేమన చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నాగరాజు, కళాశాల డీన్ ఆచార్య రమణయ్య, అధ్యాపకులు పూలమాలలు వేసి యోగి వేమనకు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య నాగరాజు మాట్లాడుతూ వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త, బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు 1839లో పుస్తకరూపంలో తొలిసారిగా వెలుగులోకి. వచ్చాయని, "విశ్వదాభి రామ వినురవేమ" అనే మాట వినని వారు ఉండరని అలాగే పామరులకూ కూడా అర్ధమయ్యే భాషలో పద్యాలు ఉండేవని, అద్భుతమైన కవిత్వం, అనంతమైన విలువగల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు సంగతులను తెలియపరిచాడని అన్నారు. కళాశాల డీన్ ఆచార్య రమణయ్య మాట్లాడుతూ వేమన పేరుతో దేశంలో అలాగే మన కడపలో యూనివర్సిటీ ఉండటం మనం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. 2006 లో అప్పటి ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా యోగి వేమన యూనివర్సిటీని ప్రారంభించారు. యోగివేమన యూనివర్సిటీలో చదివిన వారు ఎంతో ప్రతిభావంతులు అయ్యారని గుర్తు చేశానరు. అలాగే విశ్వవిద్యాలయంలో "వేమనమాట" పేరుతో వేమన పద్యాలను రాసి క్యాంపస్ లో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జయచంద్ర రెడ్డి, ఆచార్య జయరామి రెడ్డి, అధ్యాపకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంధి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలి

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలోని భాకరాపురం సబ్‌స్టేషన్ పరిధిలో మండల విద్యుత్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యుత్ అధికారులు సిబ్బంది కి తగుసూచనలుచేస్తూ ప్రతి ఒక్కరూ వారివారి వీధిని కచ్చితంగా నిర్వహించాలని నిరంతరం అప్రమత్తంగా ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ముఖ్యంగా ఆపరేటర్లు అప్రమత్తత ఎక్కువ అవసరమని మీరిచ్చే ఎల్సీలు చాలా జాగ్రత్తగా చూసుకోవాలని అలాగే లైన్మెన్ కు బిల్ కలెక్టర్లకు మీమీ బాధ్యత సక్రమంగా నిర్వహించాలని మండల స్థాయి విద్యుత్ సిబ్బందిని ఆయన మందలించడం జరిగింది అలాగే విద్యుత్ డిపార్ట్మెంట్లో ఇలాంటి సమస్యలు ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు సమస్య వచ్చినప్పుడు 44 గంటలలో వారి సమస్య పరిష్కారం అవుతుందని విద్యుత్ వైర్లు చోరీకి గురి అయినప్పుడు కచ్చితంగా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆయన తెలియజేశారు పోలీస్ డిపార్ట్మెంట్ వారు సరిగా స్పందించకపోతే తమ డిపార్ట్మెంట్ సంప్రదించాలని ఆయన తెలియజేస్తూ ముఖ్యంగా మారుమూల అటవీ ప్రాంత గ్రామాలైన చింతలచలికా రాజు కుంట చెర్లోపల్లి అనుంపల్లి గ్రామాల ప్రజలు అడవి జంతువుల భారీ నుండి పైరును కాపాడాలని రైతులు విద్యుత్ ను ఉపయోగించకూడదని దీనివల్ల రైతులకు సంబంధిత డిపార్ట్మెంట్ కేసులు బుక్ చేస్తుందని ఆయన రైతులకు తెలియజేశారు.





## కర్ణ పాపయ్య పల్లెలో చైన్ చోరీ హల్ చల్

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని కర్ణ పాపయ్య పల్లె గ్రామంలో పుట్లూరు వెంకట లచ్చుమ్మ అనే మహిళ రోడ్డు సమీపాన తోటలో తల్లి కొడుకు పంటపై పిచికారి చేసేందుకు తోటలోకి వెళ్లగా వెంకట లచ్చుమ్మ రోడ్డు సమీపాన ఉన్న సమయంలో ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి ఒక వ్యక్తి బైకు దిగి ఆమె దగ్గరకు వెళ్లి మాట్లాడుతూ ఆమె మెడలో ఉన్న మూడు తులాల చైన్ తెంచుకొని మరో వ్యక్తి బైక్ పై స్టార్టింగ్ లో ఉండి గొలుసు లాక్కుని పరారైన దుండగులు ఆమె ఫిర్యాదు మేరకు లింగాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా ఎస్సై రవి కుమార్ కర్ణ పాపయ్యపల్లె గ్రామంలోకి వచ్చి ఆమెను విచారించి దుండగులు ఎటు వెళ్లారని ఏబైకు అని ఆమెను విచారించగా వారు వెలిదండ్ల వైపు వెళ్లారని తెలుపగా వెల్లిదండ్ల గ్రామంలోకి వెళ్లి సీసీఫుటేజ్‌ను పరిశీలించి ఇలాంటి దుండగులను త్వరలో పట్టుకుంటామని అంతవరకు రోడ్డు సమీపాన ఆడవారు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై రవికుమార్ మహిళలకు జాగ్రత్తలు తెలిపారు.

# సామాజిక సమతా సంకల్ప సభకు బయలుదేరిన ప్రొద్దుటూరు వాసులు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సామాజిక సమతా సంకల్ప సభ పేరుతో సీఎం జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు ప్రొద్దుటూరు పట్టణం నుండి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, ప్రజలు శుక్రవారం ఉదయం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టి, వందల కోట్ల రూపాయల వ్యయంతో 19 ఎకరాల విస్తీర్ణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల సామాజిక న్యాయ మహా శిల్పం విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు ఆవిష్కరించనున్న నేపథ్యంలో, ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో దాదాపు 400 మంది ఉదయం 6 గంటల ప్రాంతంలో రాజన్న భోజనశాల వద్ద నుండి ఐదు బస్సులలో బయలుదేరి విజయవాడకు చేరుకోనున్నామని వివరించారు. వైసీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు వారి వారి వాహనాలలో సభాస్థలికి చేరనున్నారని తెలిపారు. సామాజిక న్యాయం, విప్లవానికి నాంది పలికింది తమ వైసీపీ ప్రభుత్వమేనని ఇందులో భాగంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్ ఆవిష్కరించనున్నారని, నియోజకవర్గం నుండి దళిత సంఘాల నాయకులు, దళిత సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి బయలుదేరుతున్నామని ఆయన తెలిపారు.

# సోమశిల వెనుక జలాలలో చేప పిల్లలు విడుదల



**నందలూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కోనాపురం గ్రామంలోని సోమశిల వెనుక జలాల నందు శుక్రవారం ఎంపీపీ మేడా విజయ భాస్కర్‌రెడ్డి, డిఎఫ్ఓలు సుస్మిత, మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో 18.66 లక్షల చేప పిల్లలను సోమశిల వెనుక జలాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 40 శాతం సబ్సడీతో 18.66 లక్షల చేప పిల్లలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. వీటిలో 8 లక్షల చేప పిల్లలు బహుదా మత్స్య క్షేత్రము నుండి, 2 లక్షల చేప పిల్లలు రాజంపేట మత్స్య క్షేత్రము నుండి, 1.2 లక్షలు చేప పిల్లలు మరియు 7.46 లక్షలు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 40 శాతం సబ్సిడీతో విడుదల చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డి ఎఫ్ఓ సుస్మిత, పీలేరు డిఎఫ్ఓ మోహన్ కృష్ణ, ఇరిగేషన్ ఈ ఈ కృష్ణమూర్తి, ఇంచార్జ్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ సుబ్బ నరసయ్య, వైసీపీ నాయకులు పెంచలయ్య, లైసెన్స్ హెూల్డర్‌లు పాల్గొన్నారు.

# చిట్వేలి మండలంలో సోషల్ ఆడిట్ త్వరలో ప్రారంభం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ప్రతి సంవత్సరం జరిగే సోషల్ ఆడిట్ ఈ సంవత్సరానికి సంబంధించి సోషల్ ఆడిట్ సిబ్బంది చిట్వేలి మండలంలో ఉపాధి హామీ కార్యాలయంలో సంబంధిత రికార్డులు వెరిఫికేషన్ ప్రక్రియలో నిమగ్నమైనట్లు స్టేట్ రిసోర్స్ పర్సన్ చంద్రమోహన్ తెలియజేశారు త్వరలోనే తమ సిబ్బంది సంబంధిత గ్రామ సచివాలయాలకు పంచాయతీలకు వెళ్లి ఉపాధి హామీ పనులు జరిగే తీరుతెన్నులను గమనిస్తూ ఎక్కడైనా అవినీతికి మరియు నిబంధనలు అతిక్రమించి పనులు చేసినట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సంబంధిత అధికారులపై సిఫార్సు చేస్తామని వారు తెలియజేశారు తమ సిబ్బందికి సంబంధించి ఎక్కడైనా ప్రజలకు ఉపాధి హామీ కూలీలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే తమ దృష్టికి తీసుకురావచ్చని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని కాబట్టి డి ఆర్ పి లు కూడా జాగ్రత్తగా ప్రతిపనిని గమనించి నిబంధనలు కచ్చి తంగా పాటించే విధంగా ఉన్నట్లయితేనే ప్రభుత్వానికి సరైన నివేదిక ఇవ్వాలని లేనిపక్షంలో ఉన్నది ఉన్నట్లుగా బయటికి తీసుకురావడమే



సోషల్ ఆర్డర్ సిబ్బందివిధి అని ఆయన తెలియజేశారు మొత్తంమీద మండల ఉపాధిహామీ సిబ్బందిపై ఇటీవల అనేక రకాల విమర్శలు వచ్చిన విషయం వివిధమే అవినీతి నిర్మూలనే ముఖ్య పాత్రను చూసి ఆడిట్‌విభాగం పనిచేస్తుందని తెలియజేశారు.

# ఎస్సీల ద్రోహి జగన్ రెడ్డి

**-రాజ్యాంగాన్ని అమలు చేయలేని నువ్వు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడమా**

**-రాష్ట్రంలో మరోసారి దళితులను మోసగించేందుకే ఈ ప్రయత్నం**

**- రమేష్ కుమార్ రెడ్డి రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్**




**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఎస్సీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్రంలో రాజ్యాంగాన్ని అమలు చేయలేని నువ్వు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడమా? ఇది ముమ్మాటికి మరోసారి దళితులను మోసం చేయడానికే అని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసలు రాష్ట్రంలో దళితులను మోసం చేసినటువంటి ఏకైక వ్యక్తి ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించే అర్హత ఏమాత్రం జగన్మోహన్ రెడ్డికి లేదని ఇది కేవలము మరొకసారి రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులను మోసగించేందుకే ఈ ప్రయత్నం చేశారని ఆయన అన్నారు అసలు ఈ వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగున్నరేళ్లలో దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగాయని ఇలా దాడులు జరుగుతుంటే ఈ వైసీపీ ప్రభుత్వం చూస్తూ ఉండిపోయిందని అన్నారు అసలు దళితులకు ఏం చేశావో ఒకసారి పునరాలోచన చేసుకోవాలని జగన్ రెడ్డికి సూచించారు. గతంలో తెలుగుదేశం పార్టీ అమలుచేసినటు వంటి 27 సంక్షేమ పథకాలను ఈ వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావలసిన ఆ 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి ఏమొహం పెట్టుకొని విగ్రహావిష్కరణ చేస్తున్నావని తీవ్రంగా మండిపడ్డారు వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 50వేల బ్యాక్లాక్ పోస్టులను భర్తీచేయలేని నువ్వు దళితుల గురించి మాట్లాడుతున్నావ్ అని దళితులను ఉద్ధరించే వాడి మాదిరి మాట్లాడుతున్నావు ఇది నీకు సమంజసమేనా అని జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారు రాష్ట్రంలో నీ సొంత నియోజకవర్గం పులివెందుల మొదలుకొని అన్ని నియోజకవర్గాల్లో దళితులపై దాడి జరుగుతూ ఉంటే ఏమి చేయలేని నువ్వు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి అర్హుడవు కాదన్నారు కోడి కత్తి డ్రామాను అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన నువ్వు ఈరోజు నీకోడికత్తి డ్రామావల్ల ఒక అమాయకుడు జైల్లో మగ్గిపోతున్నాడని ఆయన అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ వైసీపీ ప్రభుత్వంలో వేల మంది దళితులపైన దాడి జరిగిందని అసలు వారి గురించి పట్టించుకునే దాఖలాలే లేవని ఆయన మండిపడ్డారు ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయితే తప్పదళితులకు న్యాయం జరగదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ సంబేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి, పేమ్మాడపల్లి సర్పంచ్ వాసు, క్లస్టర్ ఇంచార్జ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

# కూటమి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం

**- జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోవు ఏపీ శాసనసభ ఎన్నికల్లో టిడిపి-జనసేన కూటమి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లి పట్టణం,బర్మావీధిలోని జనసేన కార్యాలయంలో జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ మదనపల్లె నియోజక వర్గంలో జనసేన చాలా బలంగా ఉందని,జనసేన కోసం మదనపల్లెలో ప్రతి ఒక్క జన సైనికుడు,జనసేన వీర మహిళ,జనసేన నాయకులు ఇప్పుడు పనిచేస్తున్న దానికంటే రెట్టింపుగా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశించిన ప్రకారం టిడిపి క్యాడరుతో కలిసి మనం పని చేస్తున్నామని,ఇక ముందు కూడా ఇలాగే పని చేయాలన్నారు. అలాగే టిడిపి - జనసేన ఇరు పార్టీలు కలిసి ఓటర్ జాబితాలో ఉన్నటువంటి బోగస్ ఓట్లని గుర్తించాలని,అలాగే చనిపోయిన వారు,బయట ఊరిలో ఉన్నవారు ఓట్లను తొలగించేలా ఆయా బూత్‌కి సంబంధించిన బిఎల్వోలు, వాలంటీర్లు సంబంధిత అధికారులతో చర్చించి ఓటర్ లిస్టులోని అక్రమ ఓటర్లను తొలగించాలని,అలా తొలగించని పక్షంలో ప్రతి బూతులో ఉన్నటువంటి దొంగ ఓట్లని జనసేన బయట పెట్టడమే




కాక,ఆయా బూతులకు సంబంధించిన బిఎల్వోలు,వాలంటీర్ల మీద కూడా చర్యలు తీసుకొనేలా అక్రమ ఓటర్ల జాబితా బయట పెట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. గతంలో తిరుపతి లోక్ సభ ఫ్రీ ఎలక్షనులో అక్రమ ఓటింగ్‌కు సహకారం అందించారని ఐఎఎస్ అధికారి గిరీష్‌ని విధుల నుండి తొలగించిన విషయం ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మదనపల్లి జనసేన నాయకులు జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్, మదనపల్లి జనసేననాయకులు కుప్పాల శంకర,కోటకొండ చంద్రశేఖర్, వినయ్ కుమార్ రెడ్డి,షేక్ యాసీన్,జనసేన సోను,సుప్రీం హర్ష,గంగాధర్,జాఫర్,రెడ్డి,గోపాల్,శేఖర్,బహదూర్ వీర మహిళలు రూప,లక్ష్మి దేవి,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ

**-సంఘసంస్కర్త, నీతి శతక కర్త యోగివేమారెడ్డి చిరస్మరణీయులు**

**- పులివెందుల ఎస్ఐ అరుణ్ రెడ్డి**

**పులివెందుల మేజర్ న్యూస్:** ఆరుశతాబ్దాల క్రితమే సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలను, సామాజిక దురాచారాలను, అంటరానితనాన్ని, జనాబాహుల్యం అనుభవిస్తున్న బాధలను, భవిష్యత్తులో సమాజంలో వచ్చే సామాజిక, రాజకీయ, ఆర్థిక మార్పులను ముందే గ్రహించి, ఆ కాలంలోనే వేమనశతకం రూపంలో ప్రజల మనోభావాలను నైతిక విలువలతో కూడిన పద్యాల రూపంలో రచించిన యోగి వేమారెడ్డి మన ప్రాంతీయుడని చెప్పుకోవడానికి గర్వపడాలని, రెడ్ల వంశస్థులలో అగ్రగన్యుడిగా, చరిత్రలో చిరస్మరణీయమైన స్థానం వేమారెడ్డికి దక్కుతుందని, నేటియువత వేమన ప్రవచించిన పద్యాల నుండి నైతిక విలువలను పెంపొందించుకోవాలని పట్టణ ఎస్ఐ అరుణ్ రెడ్డి పేర్కొన్నారు. లియోగివేమన 612 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అరుణ్ రెడ్డి, విశిష్ట అతిథిగా హాజరైన లింగాల వైయస్సార్సీపీ నేత సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్రఅధ్యక్షులు ఒంటెద్దు రామలింగారెడ్డి సమకూర్చిన దుప్పట్లను దివ్యాంగులకు, నిరాశ్రయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెండు కిడ్నీలు దెబ్బతిని, అనారోగ్యంతో బాధపడుతున్న నంద్యాల నారాయణరెడ్డి వైద్య చికిత్సలపై ఆయన భార్య పద్మావతికి సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 5 వేలు, ఎస్ఐ అరుణ్ రెడ్డి 5వేలు,విద్యుత్ శాఖలో పని చేస్తున్న దివ్యాంగ ఉద్యోగి జోసఫ్ రెడ్డి 5 వేలు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఏపీ రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రెడ్డి, ఆర్సిడిఎస్ నియోజకవర్గ నాయకులు చప్పిడి కృష్ణారెడ్డి , ప్రదీప్ కుమార్ రెడ్డి, చప్పిడి జగదీశ్వర్ రెడ్డి, రామాపురం శ్రీనివాసరెడ్డి, రామముని రెడ్డి, పవన్ రెడ్డి, కామసముద్రం చంద్రఓబుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాక్షన్ జిల్లాలో సేవారత్నం.. సాయినాధుడే ఆణిముత్యం

◆ సేవారత్న" బిరుదుతో నిరుపేదల సేవకుడు ◆ అవార్డ్ ఆత్మీయులకు అభిమానులకు అంకితం

◆ ప్రాణాలు కాపాడిన ప్రాణనాధుడు సాయి నాధుడు ◆ సాయినాథ్ శర్మకు ఢిల్లీలో డాక్టరేట్, సేవారత్న అవార్డు ప్రధానం



డాక్టరేట్ అవార్డు, సేవరత్న బిరుదు అందుకుంటున్న సాయినాథ్ శర్మ..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** ఫ్యాక్షన్‌కు కక్షలు కార్పణ్యాలకునిలయమైనకడప జిల్లాలో నిరుపేదల సేవలో మకుటం లేని మహారాజు తుడుగా నిస్వార్థ ప్రజాసేవే లక్ష్యంగా తనదైన శైలిలో దూసుకు పోతున్న కమలాపురం నియోజకవర్గం ప్రజా నాయకుడు నిరుపేదల సేవకుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ కరోనా సమయంలో చేసిన సేవలకు ప్రతీకగా కేంద్ర ప్రభుత్వ నీతి అయోగ్ సాంఘిక సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇండియన్ ఐకానిక్ పీస్ కౌన్సిల్ ఆద్వర్యంలో డాక్టరేట్ అవార్డ్ తో పాటు సేవా రత్న బిరుదు ను న్యూఢిల్లీలోని కాన్సిట్యూషనల్ క్లబ్‌లో టిబెట్ దేశపు ఉపాధ్య క్షుడుఆచార్య యేషి ప్రధానం చేసారు. శుక్రవారం సాయంత్రంకేంద్ర మంత్రులు పార్లమెంట్ సభ్యులు ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమా వేశంలో విశిష్ట అతిథిగా కేంద్ర ప్రభుత్వం తరపున టిబెట్ దేశపు ఉపాధ్యక్షుడు ఆచార్యా యేషి విచ్చేసారు.ఎంతో ప్రతిష్ఠాత్మకమైన అత్యంత ప్రధానమైన ఈ అవార్డ్ 2023వ సంవత్సరానికిగాను సాయినాథ్ శర్మ ఎంపిక కావడం ఆయన నిస్వార్థ ప్రజా సేవా నిరతకి నిదర్శనంగా నిలుస్తోంది . ఎం కామ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను న్యాయ విద్యను అభ్యసించిన సాయినాథ్ శర్మ సమాజ సేవ లక్ష్యంగా పనిచేస్తూ అనేకమంది యువతను సైతం సమాజసేవ వైపు దృష్టి మరల్చేలా కృషి చేసారు. చిన్నతనం నుంచి సమాజసేవే తన లక్ష్యంగా సాయినాథ్ శర్మ పని చేసేవారు. 1996వ సంవత్సరంలో కడప జిల్లా ఉత్తమ యువజన అవార్డుతో పాటు 1998 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ యువ జన అవార్డు కూడా సాయినాథ్ శర్మ సేవలకు లభించింది. తన దగ్గరికి ఎవరు వచ్చి సహాయం అడిగినా ఆర్తులకు ఆపన్న హస్తం అందించే ఆపద్బాంధవుడిగా కమలాపురం ప్రాంతంలో సాయినాథ్ శర్మ కు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. సాయినాథ్ శర్మ సేవలను ఈ ప్రాంత ప్రజలు రాజకీయాలకు అతీతంగా ప్రశంసిస్తూ ఉండడం గొప్ప విశేషం.. సహజంగా సమాజ సేవ పట్ల ఎంతో ఆసక్తి కలిగిన సాయినాథ్ శర్మ కరోనా కష్టకాలంలో మొదటి విడతలో ప్రతిరోజు మూడు వేల నుంచి నాలుగు వేల మంది ఆసరా లేని అన్నార్తులకు ఆకలి దప్పులు తీర్చి పేద ప్రజల గుండెల్లో ఆకలితీర్చే ఆత్మీయుడిగా ఆరాదింప పడ్డారు. మొదటి విడత కరోనా లో ఇంటి నుంచి బయటకి రావాలంటేనే భయపడి ఇంటిలోనే ప్రజలు ఉండిపోయే పరిస్థితుల్లో సాయినాథ్ శర్మ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు అయన అభిమానులు ఆత్మీయులు ధైర్యంగా బయటికీ వచ్చి ఆకలితో అలమటిస్తున్న అనేకమంది కి ఆకలి బాధలు తీర్చడం అప్పట్లో ప్రజల గుండెల్లో విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. కొందరు వృద్ధులు రోడ్ పక్కన ఫుట్ పాత్ పై అకలితో పడిపోయి తినలేని స్థితిలో ఉన్న వారికీ దగ్గర ఉండి తినపించిన సేవా ఘనత కూడ సాయినాథ్ శర్మ కు ఉండడం ఆయన మంచి గుణానికి నిదర్శనం. అలాగే కరోనా రెండవ విడత లో తన సొంత నిధులతో చెన్నై నుంచి 75 ఆక్సిజన్ సిలెండర్స్ ఐదు ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ కొని ఉచితంగా ప్రజలకు అందించి కడప జిల్లాలో ప్రాణదాత గా ప్రజల హృదయాలలో సుస్థిరంగా నిలిచిపోయారు. కరోనా రెండవ దశలో తాను స్వయానా డాక్టర్ కాకపోయినా తన సేవాబావంతో ఉచితంగా ఆక్సిజన్ సిలెండర్స్ పంపిణీ చేసి అనేకమంది ప్రాణాలు కాపాడిన సాయినాథ్ శర్మ సేవలకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి డాక్టర్ అవార్డ్ ఇవ్వడం తో ప్రాణాలు కాపాడిన డాక్టర్‌గా సాయినాథ్ శర్మ ను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం చాలామంది సమాజ సేవకులకు ఆదర్శంగా నిలుస్తుందనడం లో ఎటువంటి సందేహం అవసరం లేదు. న్యూఢిల్లీ లోని కాన్సిట్యూషనల్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వ జాతీయ అంతర్జాతీయ ఉన్నతాధికారుల ప్రపంచం లోనే ప్రఖ్యాతి కాంచిన ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ జాయింట్ రిజిస్టార్ సైమన్ లూసియానా సమక్షంలో సాయినాథ్ శర్మ కు ఈ అవార్డ్ ప్రదానం చేసారు. బంగారు పూతతో ప్రశంసాపత్రం ప్రదానం చేయడం ఈ అవార్డ్ ప్రత్యేక విశిష్టత. ఈ సందర్భంగా అవార్డ్ ప్రదానోత్సవం లో సాయినాథ్ శర్మ మాట్లాడుతూ తాను అవార్డ్ లు వస్తాయని పనిచేయలేదని కరోనా కష్ట కాలంలో మొదటి విడతలో ఆకలి తో అలమటించే వారికి అన్నం పెట్టడం రెండవ విడత లో ఆక్సిజన్ అందక అలమటించే అనేకమంది నిరుపేదలకు ఉచితంగా ఆక్సిజెన్ సిలెండర్స్ అందించి తన చేతనైనంత వరకు ప్రాణాలు కాపాడడం సామాజిక వ్యక్తిగత బాధ్యత అని గుర్తించి పనిచేసానన్నారు.తాను చేసిన ఈ సేవ ప్రజలకు ఉపయోగపడదానికి తన అభిమానులూ ఆత్మీయులు కుటుంబ సభ్యులు ఎంతోమంది ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పనిచేసారని వారందరి కృషి ఈ అవార్డ్ కు కారణమన్నారు అందుకే నా అభిమానులకు ఆత్మీయులకు ఈ అవార్డ్ ను అంకితం ఇస్తున్నానన్నారు..



మాట్లాడుతున్న కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ

# బియస్‌యన్‌యల్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా పి సూర్యచంద్ర నియామకం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాజంపేట కార్యాలయంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్గా నూతనంగా నియమిం పబడిన పి సూర్యచంద్ర కు స్థానిక నాయకులు కార్య కర్తలు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బీజేపీలో నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలు అందరూ కూడా పార్టీ గుర్తించి తగిన బాధ్యతలు ఇవ్వడం చాలా సంతోషకరం పి సూర్యచంద్ర గతంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజంపేట మున్సి పాలిటీలో ఎన్నికల్లో బిజెపి తరఫున వార్డు మెంబర్గా పోటీ చేశారు పార్టీ తనపై నమ్మకంతో ఈ గురుతమైన బాధ్యత ఇచ్చినందుకు మొదటగా రాష్ట్ర జిల్లా నాయకులు అందరికీ కృతజ్ఞతలు అలాగే తనకొచ్చిన పదవి నిబద్ధతతో పనిచేసే ప్రజలకు మరింత చెరువు కావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనతల సురేష్ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదాసు లోకేష్ బీజేవైఎంజిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ యాదవ్ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిపట్టుపోగల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శిజేకేనాగరాజుయువ నాయకులు ప్రశాంత్ ఆంజనేయులుశ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు

# మస్జీదు,దర్గాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ

– అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణం ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు గల ఆయేషా మసీదును శుక్రవారం అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా సందర్శించారు. అలాగే మసీదులో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు.అనంతరం మసీదు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా మసీదులో ఏదైనా సమస్యలు ఉన్నాయా, అవసరాలు అభివృద్ధి పనులపైన వారి అభిప్రాయాలు తెలుసుకొన్నారు. అదే విధంగా ఇమామ్, మౌజంలకు జీతాలు సక్రమంగా అందు తున్నది.లేనిది ఆరా తీశారు. అనంతరం ఎస్.ఏ. కరీముల్లా మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షణ సమస్యలు పరిష్కారం కోసం జిల్లాలో మసీదులు, దర్గాలను సందర్శిస్తూ స్థానిక సమస్యలు,అవసరాలు గుర్తించడం జరుగుతోందని తెలిపారు. స్థానికంగా గుర్తించిన సమస్యలను ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మరియు జిల్లా వక్ఫ్ బోర్డు సహ కారంతో వాటిని పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు.అలాగే ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలనువివరిస్తూవాటినిసద్వినియోగం చేసుకొనే విధంగాచైతన్య పర్చడం జరుగుతుం దన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లాను మసీదు కమిటీ సభ్యులు శాలువా,పూలమాలతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వైద్యం


ఆరోగ్య సురక్ష పై సూచనలు ఇస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ కొండయ్య

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని కుక్కరాజుపల్లి శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమంలోకుక్కరాజుపల్లి, రెడ్డికోట పంచాయతీలలోని మారుమూల గ్రామాలలోని రోగులకు వైద్యులు ఆశాలత,వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వం నిరుపేద గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వారి పాలిట ఓ వరమని డిఎం అండ్ హెచ్‌ఓకొండయ్యకొనియాడారు. ఈకార్యక్రమంలోఎంపీపీఅనసూయ నారాయణరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, కోసువారిపల్లి పీహెచ్సీ వైద్య సిబ్బందివేమారెడ్డి,కార్యదర్శిసుమతి,వీఆర్వోశ్రీనివాసులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**జమ్మలమడుగు అర్బన్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జమ్మలమడుగు శాసనసభ్యులు రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని ఐదవ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ వారితో చర్చించి వారి సమస్యలను వారి నుండి తెలుసుకున్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మూల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు రకాల పథకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక వాకప్ నేతలు పాల్గొన్నారు.

# కులగణన సర్వేని పరిశీలించిన మున్సిపల్ ఇంచార్జి వై.ఎస్.మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు చేపడుతున్న కుల గణన సర్వేను శుక్రవారం మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి పరిశీలించారు. వాటిలో భాగంగా వారు మాట్లాడుతూ.. సీఎం జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా కుల గణన సర్వే చేపట్టారన్నారు. సర్వేను పక్కాగా పూర్తి చేయాలన్నారు.సమర్థవంతంగా నిర్వహించాలని వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి,జే.సీ.ఎస్ ఇన్చార్జి చంద్రమౌళి కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి, కొండలరావు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగల శైలజ సోఫాల వీరా , అంకాలమ్మదేవ స్థాన చైర్మన్ బాటరీ ప్రసాద్, అరుణమ్మ, శ్రీరాములు కన్వీనర్లుమధు, సుబ్బరత్నమ్మ, దసరధ రామి రెడ్డి గుడ్ల సంపత్ పాల్గొన్నారు.



## బి.సి గర్జనను జయప్రదం చేయండి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణం లోగల పౌరవేదిక కార్యాలయం లో బి.సి గర్జన వాల్పోస్టర్ల ఆవిష్కరణ చేయడమైనది. ఈనెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు కడప పట్టణం లోగల టు టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర వున్న కళాక్షేత్రం నందు బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డిబాబు ఆధ్వర్యాన బి.సిల న్యాయమైన కోర్కెలు,డిమాండ్ల సాధన కొరకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఏర్పాటుచేసిన బి.సి గర్జన సభకు బద్వేలు నియోజకవర్గంలోని అన్ని బి.సి కులాల, బి.సి సంఘాల ,యస్.సి,యస్.టి, ముస్లిం మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పూలే జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి, బద్వేలు పౌరవేదిక కన్వీనర్ నానబాల వెంకటేశ్వర్లు, బి.సి సంక్షేమ సంఘ జిల్లా నాయకులు ఒంటే పీరయ్య,ఆవాజ్ కమిటీ పట్టణ అధ్యక్షులు యస్.ఏ సత్తార్,దళిత సంఘం నాయకులు వై.శింగరయ్య,ముదిరాజ్ సంక్షేమ సంఘ బద్వేలు నియోజకవర్గం కన్వీనర్ అంకనబోయిన పిచ్చయ్య, సభ్యులు యల్లయ్య,సురేష్,ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కని విని ఎరగని రీతిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

### కడప జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** విజయవాడలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సభనందు కడప జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ మరియు సామాజిక కార్యకర్త తెలికి వెంకటరమణ ,శేషు గాళ్ళ నరసింహులు తదితరు ఈ సభకు హాజరై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో కని విని ఎరగని రీతిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఒక సువర్ణ అధ్యయా నానికి నాంది పలికిందని సెకండ్ టర్మ్ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అభివృద్ధి అంటే జగన్ జగన్ అంటే అభివృద్ధి ప్రజలలో నేడు ఉందని ప్రజలు మెచ్చే నాయకుడు జగన్ అని దళితుల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని పైడిపల్లి కిషోర్ కొనియాడారు. ఈ కార్యక్రమం నందు దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీలను చిన్న చూపు చూడడం తగదు

### బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములు



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీలను చిన్నచూపు చూడడం తగదు అని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములుపేర్కొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఎస్సీల కు ఉద్యోగాలు నిధులు ఇవ్వడం లేదని. ఎసి. ఎస్టీ.సబ్ ప్లాన్.నిధులుదారి మళ్లిం చారని విమర్శిం చారుదళితులభూము లను ఆక్రమిస్తు న్నారని అడ్డుకుంటే దాడులు చేయిస్తు న్నారుని ఆరోపించారు. మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. ఈ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే వేగవంతం చేయాలి రాష్ట్రంలో ఉన్న దళిత నిరుద్యోగి లక్ష రూపాయల నుండి కోటి రూపాయలుఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎటువంటి గ్యారెంటీ లేకుండా రుణాలు మంజూరు చేయాలి ఎస్సీ కార్పొరేషన్ .మాదిగ. మాల .రెల్లి. పేర్లతో ఉన్న కార్పొరేషన్ కి తక్షణమే 3000 కోట్లు రిలీజ్ చేయాలి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ కాలనీలకు మౌలిక వసతులు నిధులు మంజూరు చెయలని అన్నారు.

# గ్రామ సచివాలయాల పరిధిలో ప్రారంభమైన కుల జనగణన

### – మదనపల్లె ఎంపిడిఓ ఎన్.భాను ప్రసాద్ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మదనపల్లె మండలంలో శుక్రవారం అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో క్యాస్ట్ సర్వే మొదలు పెట్టడం జరిగిందని ఎంపిడిఓ ఎన్.భాను ప్రసాద్ పేర్కొన్నారు.సచివాలయం పరిధి లో గ్రామ సర్పంచ్,ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు వారి గృహముల నుండి సర్వే మొదలు పెట్టడం జరిగిందన్నారు.అలాగే ప్రజా ప్రతినిదులు క్యాస్ట్ సర్వేలో పాల్గొన్నారని తెలిపారు.ఎంపిడిఓ, ఏఎస్ ఓ,ఆర్ఐలు తట్టివారిపల్లె సచివాలయం నందుజరుగుతున్నసర్వేలోపాల్గొన్నారని చెప్పారు. క్యాస్ట్ సర్వేలో ఇబ్బందులు,సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించా రన్నారు.ఈ సర్వే ఈ నెల 19 నుండి 28వ తేది వరకు 10 రోజులపాటుమండలంలో జరుగుతుందని వెల్లడిం చారు.అలాగే 29వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు సర్వేలో నమోదు కానీ కుటుంబా లను తిరిగిసర్వేచేయడంజరుగుతుందని చెప్పారు.కావున ప్రజలందరు ఈ సర్వే పూర్తి చేయడానికిసహకరిం చాలనికోరారు.ఈ సంద ర్భంగాసర్పంచ్‌సిద్ధల దీపావేమారెడ్డిమాట్లాడుతూముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డిబీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగా బీసీ కుల జన గణనకు శ్రీకారంచుట్టారన్నారు.ఈకులజనగణన పూర్తయితే బీసీలకు అన్నివిధాలా మేలు చేకూరుతుందన్నారు.

## జాతీయ అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలు : డిఆర్‌ఓ సత్యనారాయణ





**అన్నమయ్య బ్యూరో,మేజర్‌న్యూస్ :** జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు రాజంపేటలో అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలు నిర్వహి ంచడం జరుగుతుందని డిఆర్ఓ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ లో 67వ జాతీయస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీల నిర్వహణపై డిఆర్ఓ సత్య నారాయణ, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 వ తేదీ వరకు జాతీయస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలు రాజంపేట పట్టణంలోని ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈక్రీడా పోటీలకు రాష్ట్రంలోని జవహర్‌నవోదయపాఠశాలల నుంచి 44 టీములు రావడం జరుగుతుందన్నారు. క్రీడా పోటీలకు సంబంధించి ఇప్పటివరకు 31 టీమ్ లు ఆన్లైన్ రిజిస్టర్ చేయించుకోవడం జరిగిందని, ఆసక్తి గలవారుఈనెల22వరకుఆన్లైన్‌రిజిస్టర్ చేయించు కోవచ్చునన్నారు.కబడ్డీ క్రీడా పోటీలకు 450 మందిక్రీడాకారులు రావడం జరుగుతుంద న్నారు. టెక్నికల్ ,ఇతరులు 150 మంది, ఈ ప్రాంతానికి చెందిన లోకల్ పీడీలు, పిఈటిలు, 150 మంది హాజరుకావడంజరుగుతుందన్నారు. క్రీడాకారులకు వసతి, భోజన, ట్రాన్స్పోర్టేషన్, కు సంబంధించి 20 కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయస్థాయి బాలికల కబడ్డీ పోటీలలో ఎటు వంటి సమస్యలు తలెత్తకుండా ఘనంగా నిర్వహిం చి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురా వాలని డిఆర్ఓ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆర్డీవో రంగస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారిపురుషోత్తం, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వసంత, సంబంధితజిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## ఆధారిత ఉత్పత్తుల యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందులలోని “ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల”కు చెందిన నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు “జాతీయ సేవ పథకం”లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 17 జనవరి నుండి 23 జనవరి వరకు లింగాల మండలంకు చెందిన ఇప్పట్ల గ్రామంలో ‘ప్రత్యేక శిభిరాన్ని’ నిర్వహిస్తు న్నారు. మూడవ రోజు కార్యక్రమములో భాగంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామంలో పండ్లు, కూర గాయలు, చిరుధాన్యాలు విలువ ఆధారిత ఉత్ప తులు తయారీ ప్రదర్శన మరియు గ్రామంలోని వ్యవసాయ, ఉద్యాన పంటలు, పశుపోషణ తదితర విషయాల మీద సర్వే నిర్వహించారు. కళాశాల జాతీయసేవ పథకము కార్యక్రమ అధికారి శ్రీమతి నజ్మా ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు నిఖిత,జోషి,చందన,శ్రీలేఖ,సాల్మన్ అతి సులువుగా రాగి మాల్ట్ తో జావా, బొప్పాయి జామ్ మొదలగు ఇతర ఆహార పదార్థాల తయారీ విధానాలు స్వయంగా ప్రదర్శన ఉత్పత్తుల నాణ్యత ప్రమా ణాలు ఎలా కనుగొనాలో చేసి చూపించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, నజ్మా మాట్లాడుతూఇటువంటి విలువ ఆధారిత ఉత్పత్తుల యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు విపులంగా గ్రామస్థులకువివరించారు.ఈకార్యక్రమం అసోసి యేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్. బేగ్ మార్గదర్శకత్వం లో జరుగుతున్నదని కళాశాల జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారి నజ్మా, ఇతర అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజశేఖర్, ఎన్. వి. సుబ్బారెడ్డి ,నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కుల గణన సర్వేను పరిశీలించిన కమిషనర్

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేను ఎనిమిదవ సచివాలయ పరిధి నందుగల 17వ వార్డు నందు జరుగుతున్న సర్వేను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ , కౌన్సిలర్ ఎరికల్ రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు పూర్తిగా సహకారం అందించాలని, సచివాలయాల ఉద్యోగులు వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుల గణన సర్వే చేస్తున్నారని వారికి అవసరమైన అన్ని వివరాలు అందజేసి, సజావుగా జరిగిన చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరో గంగిరెడ్డి నోడల్ ఆఫీసర్ ప్రవీణ్ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు సభకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ బహిరంగ సభకు విచ్చేయుచున్న సందర్భంగా పోరుమామిళ్ల నుండి తెలుగు తమ్ముళ్లు బయలుదేరి వెళ్లారు. కమలాపురంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయుటకు వెళుతున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లేత్ మిషన్ షరీఫ్, గురప్ప మొగల్ జిలాని, మొగల్ చిన్న , సయ్యద్, మస్తాన్, రఫీ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com


# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

### – జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సునీత కులదీప్



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న డాక్టర్లు, ప్రజాప్రతినిధులు

**దువ్వూరు, మేజర్ న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి(జిల్లా అంధత్వ నివారణ సంగం) డాక్టర్ సునీత కులదీప్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చింతకుంట 2 సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమం చింతకుంట ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ వికసిత అధ్యక్షతన నిర్వహిం చారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సునీత కులదీప్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు దన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యం అందించాలనే ఆలోచలతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూసద్వినియోగం చేసుకో వాలని సూచించారు. సురక్ష కార్యక్రమం మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ఆలోచనలో భాగంగానే, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏవరికి ఆలోచన లేనివిధంగా మన గొప్ప వరం లాంటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేసి రాష్ట్ర ప్రజ లకు వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్య తనిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా కార్పొరేట్ వైద్యాన్ని పేదల ఇంటి ముందుకే తీసు కురావడం అనే కార్యక్రమాన్ని జరిగింద ˇన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష 2 శిబిరంలో డాక్టర్ వికసిత, డాక్టర్ యం. నాగయ్య, డాక్టర్ శ్రీలలిత, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 380 మందికి వారికి సంబంధించిన 11 రకాల పరీక్షల నుకూడానిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే కంటి వైద్య నిపుణులు చంద్రమౌళి కంటి పరీక్షలు నిర్వహించారు. 9 మందికి కంటి అద్దాల అవసరమని నిర్ధారించారు. అనంతరం ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతకుంటసర్పంచ్‌కోగటం వీరారెడ్డి ,చింతకుంట 2 ఎంపీటీసీ సభ్యులు బొమ్మిరెడ్డి ప్రతాపరెడ్డి, పం చాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, మండల ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ , సూపర్వైజర్లు శాంత కుమారి, మేరి సువర్ణ, వైయస్సార్ హెల్త్ సెంటర్ సుధా, ఏఎన్ఎం శివకుమారి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇంచార్జి ఎంపిడిఓ పులిరామ్ సింగ్

**సిద్దవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య రక్షగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఇంచార్జి ఎంపిడిఓపులిరామ్‌సింగ్ తెలిపారు. మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ భాకరాపేటలో శు క్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల ఆరోగ్యంగా ఉండాలని ఆయా గ్రామాల్లోని సచివాలయ కేంద్రాల్లో వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఎక్కువశాతంపేద ప్రజలు బీపి, షుగర్, అస్తమాతో వస్తున్నారని వైద్యులు పరీక్షించి వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. అలాగే అందు బాటులో లేని మందులను సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ ద్వారా తెప్పించి సీహెచ్ఓ, ఏఎన్ ఎంల ద్వారా ఇంటింటికి పంపడం జరుగు తుందన్నారు. అలాగే ఇక్కడ చికిత్స అందించలేని రోగులను ఉన్నత వైద్యం కోసం రిమ్స్ ఆసుపత్రికి, సంబంధిత ఆసుపత్రులకు తరలించడం జరుగు తుందన్నారు. వారికి వైద్యం అందించి ఆసరా డబ్బులు అందించడం జరుగుతుందన్నారు. కంటి చూపుకు సంబందించిన పరీక్షలు నిర్వహించి కంటి చూపు మందగించిన రోగులకు వైద్యులు అద్దాలను కూడా 20 రోజుల్లోనే పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీఛైర్పర్సన్‌రాజేశ్వరి రెడ్డి, వైద్యాధికారి శివ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల మండలంలోని ఎర్రబల్లి సచివాలయంలో శు క్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వాటిలో భాగంగా ఎర్రబల్లి గ్రామ సచివాలయం2లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడమైనది. ఈ క్యాంపులో 401 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడమైనది . ఈ కార్యక్ర మంలో 5గ్రామాల ప్రజలు వైద్య సేవలను వినియో గించుకోవడమైనది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులతో పాటు ఎంపీడీవో డిఆర్ సి వేంకటేశ్వర్లు, లిఖిత స్పెషలిస్ట్ డాక్టర్స్ , వైద్య సిబ్బంది, సచి వాలయ సిబ్బంది వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది..



# దళితులపై దాడులను అరికట్టడంలో వైకాపా ప్రభుత్వం విఫలం

### – బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి టిడిపి నాయకుల వినతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ నాలుగన్నరేళ్ల కాలంలో ప్రతి రోజు దళితులపై దాడులకు పాల్ప డుతున్నారని టిడిపి నాయకులు ఆరోపిం చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్ర హాన్ని ఆవిష్కరించే అర్హత ముఖ్యంగా ఎక్కడ ఉం దని నిలదీశారు. శుక్రవారం మదనపల్లి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజక వర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి, అంబేద్కర్ విగ్ర ˇహానికి రాష్ట్రంలో జరుగుతున్న అప్రజాస్వామ్య చర్యలకు ,దళితులపై జరుగుతున్న దాడులపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం నియోజక వర్గ కార్యాల యంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ ఐటీడీపీ ఛాంపియన్ కాశీ శ్రీరామ్ వాల్మీకి,జిల్లా ఉప ఛాంపియన్ వేల్పుల వెంకటేష్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం ప్రభాకర్,తెలుగు యువత ఉపాధ్యక్షుడు మల్లెం ప్రకాష్,ప్రధాన కార్యదర్శి బావాజాన్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు సాకే కృష్ణమూర్తి,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి రామాంజ నేయులు,కోళ్లబైలు యునిట్ ఇంచార్జి పసుపులేటి శ్రీనివాసులు,మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శేఖర్,మండల తెలుగు యువత రెడ్డి కుమార్,పట్టణ ఐటిడిపి అధ్యక్షులు గురుమూర్తి, నాయకులు తమ్మిశెట్టీ రామకృష్ణ, సికిందర్,మేస్త్రీ శీనా తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. దళితుల అభివృద్ధికి మొండి చేయి చూపడంతోపాటు సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిం చారని విమర్శించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీలు అధికార వైకాపాకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# నిరాశ్రయుల మధ్య యోగివేమన జయంతి

### నిరాశ్రయులకు రెడ్డి కమ్యూనిటీ వారు అన్నదానం



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందులలోని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీఆర్‌సిడిఎస్ ఆధ్వర్యంలో లింగాల మండలం లోని ఇప్పట్ల వద్ద ఉన్న లీలావతి వృద్ధాశ్రమం నందు శుక్రవారం నిరాశ్రయుల మధ్య యోగి వేమన జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి, అనంతరం యోగి వేమారెడ్డి ని స్మరించుకొనీ పులివెందుల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డిని చింతకుంట మహేశ్వర్ రెడ్డిని రామానుజన్ రెడ్డిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి కమ్యూనిటీ సభ్యులు మాట్లా డుతూ యోగివేమన జయంతిరోజున వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని , మరి ముఖ్యంగా రెడ్డి కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్ర మాలు చేపట్టడం మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిడిఎస్‌రాష్ట్ర అధ్యక్షులు యార్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట మహేశ్వర్ రెడ్డి, రాయలసీమ యూత్ వింగ్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి లింగాల మండలం మండల ,పులివెందుల సభ్యులు రామానుజన్ రెడ్డి రాష్ట్ర మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రసూల్ పులివెందుల యాదవ సంఘం నాయ కులు సాయి పులివెందుల విలేకరుల సంఘం అధ్యక్షుడు చంద్రా రెడ్డి సూర్య పేపర్ విలేకర్ మురళి ,ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# చంద్రబాబు సభకు కలసపాడు నుంచి భారీగా తరలిన టీడీపీనాయకులు



**కలసపాడు మేజర్ న్యూస్:** కమలాపురంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న రా.కదలిరా బహిరంగ సభకు బద్వేలు ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనాయకుడు రితీశ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కలసపాడు మండల పార్టీ అధ్యక్షుడు గోపారపు వెంకట రామి రెడ్డి ఆధ్వర్యంలోటీడీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల్లో దౌర్జన్య నిరంకుశ పాలనను గద్దె దింపే సమయం దగ్గరలో ఉందని ఆయన పేర్కొన్నారు.. చంద్రబాబు నాయుడిని అధికారంలోకి తెచ్చేందుకు మా వంతు కృషిచేసిముఖ్యమంత్రిగా గెలిపించి రాష్ట్ర అభివృద్ధిని చూద్దాం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల టిడిపి నాయకులు తరలివెళ్లారు.



**లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని కామసముద్రం గ్రామంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు డాక్టర్ రజిత్,రీఛార్చర్ తిరుపాల్, ఆ గ్రామంలో వెళ్లి ఇంటింటికి వైద్యంలో భాగంగా ఇంటి వద్దకే వైద్యం ఎలా అందుతుంది అంగన్వాడి కేంద్రంలో పౌష్టికా ఆహారం అందుతుందా హాస్పిటలలో మందులు పంపిణీ ఎలా ఇస్తున్నారు ఆ గ్రామస్తులను వారు ఆరా తీశారని తెలిపారు. అనంతరం సచివాలయంలో విలేజ్ క్లినిక్‌లో డాక్టర్ సుభాషిని, వైద్య సిబ్బందిని అందరితో కలిసి చర్చించినట్లు వైద్యులు తెలిపారు. అని వారు ఆ గ్రామంలో పర్యటించారు**

# చెన్నూరులో కమలాపురం మార్కెట్ యార్డు డైరెక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి పుట్టినరోజు వేడుక



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** కమలాపురం మార్కెట్ యార్డు డైరెక్టర్ గోర్ల పుల్లయ్య చంద్ర ఓబుల్ రెడ్డి (చిన బాబు )జన్మదిన వేడుకను శుక్రవారం చెన్నూరులో ఘనంగా నిర్వహించారు. మండలంలోని స్థానిక ఎంపీపీ కార్యాలయంలో వైసీపీ నాయకులు,యువత ఆధ్వర్యంలో చిన బాబు కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్బంగా చంద్ర ఓబుల్ రెడ్డికి నాయకులు,యువకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ లు మాట్లాడుతూ యువ నాయకుడు చిన బాబు ఆ దేవుడి అస్సిసులతో ఆయురా రోగ్యాలతో ఉంటూ ఇలాంటిపుట్టినరోజువేడుకలుమరెన్నోచేసుకోవాలనిఆకాంక్షిస్తున్నా మన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంక రించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి, ఎంపీపీచీర్లసురేష్‌యాదవ్,వైసీపీనాయకులుయర్రసానిమోహన్ రెడ్డి,రఘురామి రెడ్డి,అర్.సికొండారెడ్డి,టి.ఎన్ చంద్రారెడ్డి,యువకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని జమ్మలమడుగు తాసిల్దార్ గుర్రప్ప తెలిపారు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభించారు అనంతరం గురప్ప మాట్లాడుతూ ఓటు హక్కు అనేది నైతిక విలువలతో కూడిన ఓటింగ్ వైపు యువత పయనించాలన్నారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కు అనే ఆయుధంతో మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎన్నికలలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వేణుగోపాలరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# టీడీపీ హయాంలోనే బీసీలకు పెద్దపీట...

- రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ, జనసేన పార్టీల సమన్వయంతో ముందుకెళ్దాం
- తంబళ్లపల్లిలో టీడీపీ జెండా ఎగరేద్దాం - జయహో బీసీ కార్యక్రమంలో

మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హయాంలోనే టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్దపీట వేశారని తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని జ్యోతి బస్టాండులో మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ కు బీసీ నాయకులు ఘన స్వాగతం పలికి, బస్టాండ్ నుంచి భారీ ర్యాలీగా వెళ్లి బీసీ కాలనీవద్ద ఉన్న షాదీ మహల్ లో జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. గత టీడీపీ హయాంలో బీసీలకు చేసిన అభివృద్ధి, సంక్షేమం, గురించి ప్రజలకు వివరించారు. బీసీల అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ, జనసేన ఉమ్మడి పార్టీల నాయకత్వం తో తంబళ్లపల్లిలో టీడీపీ జెండా ఎగరాలని పిలుపు నిచ్చారు. గత ప్రభు త్వం బీసీ కార్పొరేషన్ల ద్వారా అవసరమైన రుణాల అందించి ఉపాధి, ఉద్యోగ అవకా శాలు కల్పించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం లో బీసీలు దగాపడ్డారని నిధులు, విధులు, లేని కార్పోరేషన్లు ఏర్పాటు చేశారని విమర్శిం చారు. తంబళ్లపల్లి నియోజ కవర్గంలో అరాచ కాలు, భూఆక్రమణలు, ఇసుక దోపిడీలు, ఎక్కువయ్యా యని మండిపడ్డారు. 2014-19లో రూ.2వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేశానని, తనను ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని కోరారు. ఈనెల 24న పీలేరులో జరిగే బహిరంగ సభకు నియోజకవర్గంలోని టిడిపి జనసేన పార్టీ నాయకులు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, తంబళ్లపల్లి నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సిద్ధప్ప, రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్ పార్లమెంటు, ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు, రాజంపేట తెలుగు యువత ఉపాధ్య క్షులు సుదర్శన్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, టిడిపిమండల కన్వీనర్లు నారా యణ స్వామి రెడ్డి, ఆనంద్ రెడ్డి, పాలగిరి సిద్ధ, మండల ప్రధానకార్యదర్శులుదేవరింటి కుమార్, శివానంద, జనసేనపార్టీ నియోజక వర్గ అధ్యక్షులు సాయినాథ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యవర్గ కార్యదర్శి ఎండి మస్తాన్, రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి మొట్టుకు శివ, మాజీ ఎంపీటీసీ సిద్ధప్ప నాయుడు, టిడిపినాయకులు బంగారు వెం కటరమణ, సుకు మార్, దేరంగుల నారా యణ, కనకంటి ప్రసాద్, షమీవుల్లా, చాకన రాజా, కుడుం రంజిత్ కుమార్, రియాజ్‌అలీ ఖాన్, దేవుడు నాగరాజు, శిల్ప అంజి, గట్టి రెడ్డన్న, జనసేన నాయకులు షాకీర్, చింతల కిరణ్, ముద్దసాని నాగరాజు, చింతకాయల వినోద్,దేవేంద్ర, టిడిపి జనసేన, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## జాయింట్ కలెక్టర్ సమావేశానికి హాజరైన పంజం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు నుండి జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం రాయచోటి కలెక్టర్ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయం , అనుబంధ శాఖలు జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ నాయక్ జిల్లాలోని ఆర్టికల్చర్ అగ్రికల్చర్ అధికారులు ,డిఏ బి మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

# కురువంక పంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్ చలపతిది ప్రత్యేక ముద్ర

- నియోజకవర్గ వైసిపి ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ కితాబు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కురువంక పంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్ పసుపులేటి చలపతిది ప్రత్యేక ముద్ర అని మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ కితాబునిచ్చారు.శుక్రవారం కురవంక సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిస్సార్ అహ్మద్ హాజరయ్యారు. ముందుగా సర్పంచ్ చలపతి మరియు స్థానిక ప్రజలు నిస్సార్ అహ్మద్ కు గజమాలతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పరిధిలో చికిత్సలు చేయించుకోవడానికి 3000కి పైగా జబ్బులు తీసుకొచ్చారన్నారు.నాడు-నేడుతో ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులతో సమానంగా తీర్చిదిద్దారని కొనియాడారు.ఇకపోతే ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలను అందించే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష తొలి,మలి విడతలను చేపట్టారన్నారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే ముఖ్యమంత్రిని,ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తననుఆశీర్వదించాలనిప్రజలనువిజ్ఞప్తిచేశారు.అనంతరం సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ తన ఆహ్వానం మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి నిస్సార్ చేయడం ఆనందంగా ఉంద న్నారు.ఆయన ఎంతో స్నేహశీలి,మంచి వ్యక్తి అని కొనియాడారు.త్వరలో జరుగబోవు అసెంబ్లీ ఎన్నికలలో ఆయనకు తన సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు వైద్య సిబ్బంది చేస్తున్న పరీక్షలను వారు పర్యవేక్షించి,ఆరోగ్య కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పసుపులేటి శశి కుమార్,ఎంపీడీవోభానుప్రసాద్,వైద్యసిబ్బందిపంచాయతీప్రజలు పాల్గొన్నారు,



## 39వరోజు అంగన్వాడి సమ్మెలో చెవిలో పువ్వు చేతిల్లో చిప్పా

**మైదుకూరు మేజర్ న్యూస్ :** గత ఎన్నికల ముందు ఇప్పుడున్న రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన హామీలలో భాగంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నేడు వేతనాలు పెంచకుండా అంగన్వాడీల చెవులోపులు పెట్టింది. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసరధరల నేపథ్యంలో ప్రభుత్వంఇచ్చేటువంటి వేతనం ఏమాత్రం సరిపోక అడుక్కునే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను తీసుకొచ్చింది. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చేతనైతే అడుక్కోండి లేకపోతే బిక్ష వేస్తే తీసుకోండి అనే రీతిలో వివరిస్తుంది అనే విధంగా చెవులో పూలు పెట్టి చేతికి చిప్పిచ్చింది అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అబద్దాలతో పంగనామాలు పెట్టిన ఈ ప్రభుత్వానికి గోరీ కట్టే సమయం ఆసన్నమైం దను,తమప్రానాలను సైతం లెక్కచేయకుండా 15 మంది రాష్ట్రనాయకులు ఆమరణ నిరాహార దిక్షలలో కూర్చు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి లకు వేతనాలు పెంచి,గ్రాడ్యూటీ అమలుజరిపి,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు ప్రమోట్ చేయాలి,దీక్షల్లో కుర్చున్నవారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన చూస్తూవురుకునేప్రసక్తేలేదని మైదుకూరు నియోజక వర్గంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్‌హెల్పర్స్‌యూనియన్‌నాయకులుధనలక్ష్మి, భారతి, లక్ష్మి,విజయ,లేదమ్మా,చెన్నమ్మ,అనురాధ, అంజలి, లత, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రంపల్లి అజయ్, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు శ్రీరాములు, ఎంఈఎఫ్ జిల్లాఅధ్యక్షుడుబాబు,సాల్మన్ తదితరులు పాల్గొన్నారు




## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు

**వానకు తడవని వారు ఉండరు వేమన పద్యాలు రాని వారు ఎవరు ఉండరు –ప్రజాకవి వేమన కవి సత్యాన్ని చాటే చరిత్రకారుడు**

**బాలశివ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ – వేమన ప్రజాకవి, సంఘుసంస్కర్త. "విశ్వదాభిరామ వినురవేమ"**



**మైదుకూరు మేజర్ న్యూస్ :** జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలు మైదుకూరు లోని ఒనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ ఎస్ బి ఎస్ వై ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ బి సురేష్ బాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవికళ్యాణ్, వేణుగోపాల్ నాయక్, శేఖర్ ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ వేమన పేరుమీదనే కడప జిల్లాలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఉందని మంచి చదువులతో పాటు సంస్కారాన్ని నేర్పిస్తుంది అని ఏటా జనవరి 19వ తేదీన వేమన జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వేమన ప్రజాకవి, సంఘుసంస్కర్త. "విశ్వదాభిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగు వాడు ఉండడు. వానకు తడవనివారు, ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగువారు ఉండరని లోకోక్తి. వేమన అని చెప్పడం జరిగింది.తేట తెలుగు, ఆటవెలదులలో అనేక ఉపమానాలతో ప్రకృతి సత్యాలనుప్రపంచానికి అందించిన ప్రజాకవి వేమన. కవి సత్యాన్ని చాటే చరిత్రకారుడుకావాలని, కల్పనలను వినిపించేవాడు కారాదని చాటిచెప్పిన మహనీయుడు.ఆకాశవీధిలో హడావిడిగా వడివడిగా పారిపోతున్న కవిత్వాన్ని భూమార్గంపట్టించారాయన. సమాజంలో తాను దర్శించిన, అనుభవించిన ప్రతివిషయాన్నివస్తువుగా స్వీకరించి పద్యరూపంలో చెప్పిన ఘనుడు. చదువుకున్న వాళ్లకేఆయన మహాకవి. పామరులకు ఆయన మహాయోగి. మానవులంతా ఒకేకులం వారని చాటిచెప్పిన విశ్వకవి. ఆయన ప్రతిపద్యం అదో వేదం.అందుకే అంటారు ఐదో వేదం... వేమన పద్యం అని. 400 సంవత్సరముల క్రిందట ఆధ్యాత్మిక రంగములో మెరిసిన వజ్రం వేమన యోగి. భూమి మీద జన్మించిన యోగులలో ఉత్తమమైన యోగి వేమన యోగి. ప్రజాకవి, సాంఘిక విప్లవకారుడు, హేతువాదిగా కొందరికి కనిపించినా, అంతు తెలియనిఆధ్యాత్మికవేత్త వేమన యోగి. అందరి స్వాముల వలె ఈయన ప్రచారము కాకున్ననూ, అందరికంటే మేటి యోగియని చూడక నేచెప్పవచ్చును. ఒక్క గ్రంథములో గల సారాంశమునంతటినీ ఒక్క పద్యములో ఇమిడ్చి చెప్ప గలిగినవాడు వేమన ఒక్కడేనని గట్టిగాచెప్ప వచ్చును. వేమన స్వచ్ఛమైన తెలుగు భాషలో పద్యమును వ్రాసి చెప్పాడు. సంస్కృతము జోలికి పోలేదు. ప్రతి పద్యముబాహ్యముగా చెప్పినట్లు కనిపించుచుండును. వాస్తవముగా తన పద్యముల లో ఆత్మజ్ఞానము తప్ప నీతి, న్యాయము గురించి ఏమాత్రము లేవు. ఆయన పద్యములలోని జ్ఞానమును తెలియక చాలామంది అవి బంగారమును తయారుచేయు విధానమనియో, వైద్యవిధానమన కొంత లోకనీతి అనియో చెప్పుకోవడము జరిగినది. వేమనయే స్వయంగా "నేను చెప్పినదంతయూ జ్ఞానమే" అని అన్నాడు. జ్ఞానము అర్థం చేసుకోలేని వారు వేయి విధముల అర్థముతోఆయన పద్యములనుపోల్చుకొనుచుందురు.తన పద్యములను అర్థము చేసుకొను శక్తి అందరికీ ఉండదని తెలిసిన వేమారెడ్డి, తనఅంత్యకాలంలో తన కులములో కొందరి యువకులను పిలిచి తన పద్య రహస్యములన్నియు తెలిపి "నా జీవితము అంతయూ గడచిపోయినది నేను చెప్పినజ్ఞానమం తయూ నా పేరు మీద మీరు ఊరూరు తిరిగి, ప్రచా రము చేసి అజ్ఞానులను జ్ఞానులుగా మార్చుమని" తెలిపినాడు. ప్రయాణము చేయుటకు ఆ కాలములో ఇప్పటిలా వాహనములు లేవు. కావున ప్రయాణ మునకు అనుకూలముగ మంచిగుఱ్ఱములను పెట్టుకొని, గ్రామములకు పోయి అక్కడగల సత్రము లలో దిగి, ఊరి ప్రజలందరికీ వేమారెడ్డి వచ్చాడని దండోరావేయించి, సాయంకాలము తనవద్దకు అందరూ వచ్చునట్లు చేసి,తన పద్యముల జ్ఞానమును బోధించమని వేమనచెప్పిపోయినాడు. పెండ్లియైన వారికి అనుకూలముగా ఉండదని, పెండ్లికాని వారికి మాత్రమే ప్రచార కార్యమును తెలిపిపోయినాడు. తన జ్ఞానమును ప్రజలు తెలుసుకోవలయుననీ, తప్పక తనమాట ఆచరించు స్వకులస్థులైన వారికే "వేమారెడ్డి పేరుతోచలామణి కమ్మని" కూడా తెలిపినాడు. చాలాకాలము వేమన ఆశించినట్లు వేమారెడ్డి పేరుతో కాపువారు ఊరూరా జ్ఞానమునుచాటుచుండిరి. ఇప్పటి కాలములో ఆ పద్ధతియందు కొంత మార్పు వచ్చినది.ముఖ్యముగా చెప్పాలంటే వేమన జీవిత ధ్యేయమైన జ్ఞాన ప్రచారము, రెడ్డి కులస్తుల మీదనే వేమన పెట్టి పోయాడు. రెడ్డికులస్తులు వేమన ప్రచార సంఘమును స్థాపించి, ఆయన గొప్పతనమును చాటి చెప్పితే, వేమన కీర్తి భారతదేశములోనే కాకవి దేశములకు కూడా విస్తరించగలదు. జ్ఞాన బోధలు చేయమని రెడ్డి కులస్తులకు కీర్తివచ్చునట్లుచేసి, లోకము లోనున్న వారందరికీతన ధర్మములు తెలియునట్లు చేసిన వేమన జన్మ, రెడ్డి కులమున రత్నము లాంటిది. ఇప్పటికైనా రెడ్డి కులస్తులు మేల్కొని, వేమనప్రచార సభలు నిర్వహించి, వేమనఆశయములను నెరవేర్చినచో వారి జన్మ ధన్యమగును. 1839వ సం?లో ఇంగ్లాండు దేశస్తుడైనసి.పి. బ్రౌన్ దొర వేమన పద్యములలోని ఆధ్యాత్మిక శక్తిని గుర్తించి, ఆయన పద్యములను ఇంగ్లీషులోనే కాక, మరెన్నో విదేశీభాషలలో ముద్రించి ప్రచారం చేశారు. వేమన పద్యములను కొందరు విడదీసిచెప్పుకొనినప్పటికీ, వాటికి ప్రపంచరంగే పూసివాటిలో ఆధ్యాత్మికము కనపడకుండ చేశారు.వేమన ఒక ఆధ్యాత్మికవేత్తయేగాక నేటి హేతువాదులందరికీ ఆది గురువు లాంటివాడు. దేవతా పూజలన్నిటినీ,మూఢభక్తినీ, ఆత్మ వివరములేని ఆచారాలను, అధర్మాలను హేతువాద పద్ధతిలో, నిష్పక్షపాతముగా ఖండించాడు. వేమన సాక్ష్యాత్తూ దేవుని అంశ అయిన "భగవంతుడు" అని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి ద్వారా ఈ లోకానికితెలిసింది. 'విశ్వద' అనగా విశ్వమంతా ధరించిన పరమాత్మ యనీ, 'అభిరామ' అంటే గొప్పదైన ఆత్మయనీ, 'వినుర వేమా' అనగా"జీవాత్మ! వినుము" అని అంటూ తన పద్య మకుటము అయిన "విశ్వదాభిరామ వినురవేమా" లో త్రైతసిద్ధాంతమునేప్రకటించాడనే రహస్యం బయల్పడింది.వేమనపద్యములలోని ఆత్మజ్ఞానమును పూర్తి అవగాహన చేసుకుని, ఆయనగొప్పతనమును గుర్తించగలిగితేఆయనయోగీశ్వరుడని తెలియ గలదు.వేమనవారసులమైన మనము ధనవ్యయమో, శ్రమవ్యయమో చేసి జ్ఞాన ప్రచారము చేసి వేమన పేరు నిలబెట్టుదాముఅని తెలపడం జరిగింది.



## ప్రభుత్వం దిగివచ్చేదాకా ఆందోళన కొనసాగిస్తాం



**పీలేరు మేజర్ న్యూస్ :** పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పీలేరు అంబేద్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఒక ఏడాదిగా పిఎఫ్ ఏపీ జి ఎల్ ఐ సరెండర్ లీవ్, డిఏ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఏడు విడుదల డి ఏ ను వాయిదాలలో చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికీ మాట నిలబెట్టుకోలేని పరిస్థితి ఉద్యోగుల పట్ల చిన్నచూపు తగదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 12వ పిఆర్సి కమిటీని కంటిచూపు చర్యగా వేసి ఉద్యోగులకు మొండి చేయి చూపించారు. ప్రస్తుత ధరలు సూచిక మేరకు 30% ఇంటీరియర్ రిలీఫ్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చి బకాయిలను విడుదల చేసే వరకు విశ్రమించేది లేదని వారు తెలియజేశారు. పిఎఫ్ ఎంత సొమ్ము ఉందో తెలియలేని అగమ్యగోచర పరిస్థితిలో ఉపాధ్యాయులు ఉన్నారు.ఆందోళనను కొనసాగిస్తామని ఉద్ఘట్టించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సదాశివరెడ్డి, అన్నమయ్య జిల్లా ట్రెజరర్ చంద్రశేఖర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు రాధాకృష్ణ, సిపిఎస్ కన్వీనర్ రమేష్ రెడ్డి, వెంకటరమణ దేవేందర్ రెడ్డి, విజయకుమార్ ,అనిరుద్రయ్య, నారాయణ నాయుడు, ఈశ్వరయ్య, జయరాం, సుధాకర్,రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానం అందుకున్న విరజానంద స్వామి



మైదుకూరు మేజర్న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారి మఠం తోట్లపల్లిసత్యనారాయణ ఆశ్రమపీఠాధిపతులు విరజానంద స్వాముల వారికి అయోధ్య రామాలయంలో జరిగే బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానము అందడం జరిగింది, శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశీస్సులేనని ప్రతిష్ట మహోత్సని చూడడం కూడా స్వాముల వారి అనుగ్రహం మేనని అన్నారు. 22 జనవరి 2024 వ సంవత్సరం లీలవంక జనకుడు జన్మించిన అయోధ్యనందుబాలరామునివిగ్రోప్రతిష్టమహోత్సవానికిప్రతి ఒక్కరూ చూసితరించవలెనని విరజానంద స్వాముల వారు తెలిపారు. కుమారుడిగా సోదరిగాశ్రీరామ చంద్రమూర్తి అందరికీ ఆదర్శనీయులుగా స్వామివారి ప్రతిష్టమహోత్సవం యుగానికిఒకేసారి జరుగుతుందని అన్నారు.

## యన్ఆర్ఐ టిడీపి,జనసేన ఆధ్వర్యంలో యుగపురుషులు ఎన్టీఆర్ వర్ధంతి నివాళులు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగు దేశం, జనసేన అధ్వర్యంలో ఒమేరియా పార్క్ లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగువాడి సత్తా ప్రపంచానికి పరిచయం చేసిన ధీరుడు,బడుగు,బలహీన వర్గాల చేత "అన్నా "అని పిలిపించుకున్న ఆత్మీయుడు,ప్రజలే దేవుళ్ళు అనే నినాదం తో పరిపాలన చేసి "మా రామయ్య" రామ రాజ్యం మళ్లీ తెచ్చాడు అని ప్రజల దీవెనలు పొందిన మహనీయుడు,కృష్ణుడి అవతారం పాత్ర,రాముడి పాత్ర పోషించి అందరికీ ఆరాధ్యుడుగా , స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి ప్రతి ఇంటికి పెద్దాయనగా ప్రతి ఇంటిలో పూజింపబడే నాయకుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆహార పాకెట్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ , జనసేన నాయకులు పాల్గొన్నారు.



# దళితులపై కపట ప్రేమ చూపుతున్న ముఖ్యమంత్రి జగన్

**– అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించే అర్హత ఆయనకు లేదు – టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దళితులపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ ఆరోపించారు.శుక్రవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓవైపు దళితులపై దాడులు జరుగుతున్నా స్పందించని ముఖ్యమంత్రి,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తాను దళితుల పక్షపాతిని అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 20 వేల కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను తప్పుదోవ పట్టించారని,సుమారు 20 మందిపై దాడులు జరిగిన కనీసం స్పందించక పోవడం శోచనీయమన్నారు.కోడి కత్తి దాడిలో నిందితుడుగా ఉన్న శీను ఓ దళితుడని,ఆయనకు బెయిల్ రానివ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యేలకు నియోజకవర్గాలను బదిలీ చేయడం ముఖ్యమంత్రి జగన్ కే చెల్లిందని ఎద్దేవా చేశారు.ఇక మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే నవాజ్ బాషా నిజాయితీ పరుడని,లా అండ్ ఆర్డరును కాపాడిన వ్యక్తి అని గుర్తు చేశారు.నియోజకవర్గంలో పెద్దిరెడ్డి కుటుంబం ఆటలు సాగనివ్వకపోవడంతో ఆయనకు టికెట్ రానివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ముఖ్యంగా నవాజ్ బాషా పాలనలో కబ్జాలు,దౌర్జన్యాలు,అల్లర్లు లేవని ముక్కుసూటితనంతో ఆయన పాలన సాగించారని ప్రశంసించారు.ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,వైకాపా ప్రజాప్రతినిధులు ప్రజల విశ్వాసం కోల్పోయారని,మరో మూడు నెలల్లో జరిగే ఎన్నికల్లో ఆ పార్టీ కనుమరుగవడం ఖాయమన్నారు. అదేవిధంగా టిడిపి – జనసేన కూటమి అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పూల మురళి, విజయమ్మ,గండికోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

– పార్టీకి ఊపిరిపోసిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర – కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అల్లా బకాష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సుదీర్ఘమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో మరో గాంధీ రాహుల్ గాంధీ అని,త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అయనను ప్రధానిని చేసుకోవాలనే ఏకైక లక్ష్యంగా పార్టీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అల్లా బకాష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మదనపల్లి నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుండి మహిళలు,యువత కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్షులు సమక్షంలో చేరడం జరిగింది.ఇందులో భాగంగా నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ పార్టీ అభివృద్ధి కోసం తయారు చేసిన రావాలి కాంగ్రెస్,కావాలి కాంగ్రెస్ గోడ పత్రికలను ఆవిష్కరించారు.త్వరలో జరిగే ఎన్నికల సంగ్రామంలో రెడ్డి సాహెబ్ ను ఆశీర్వదించాలని అల్లా బకాష్ పిలుపు నిచ్చారు.అనంతరం రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పార్టీకి ఊపిరిపోసిందని దీన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజల్లో ఎండగట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకుగా మలుచుకోవాలని సూచించారు. దేశచరిత్రలో కాంగ్రెస్ పార్టీ పోషిస్తున్న పాత్ర అద్వితీయమన్నారు.గాంధీ కుటుంబం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న సేవలను కొనియాడారు.2024 ఎన్నికల్లో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవటానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు.చివరగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుక్కా రాజశేఖర్ నాయక్ మాట్లా డుతూ దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నదని తిరిగి నూతన ఉత్సాహంతో పూర్వవైభవం తీసుకురావడానికి ఎన్నికలకు సమయాత్తం కావాలన్నారు.ఏపీసిసి అధ్యక్షు రాలు వై.ఎస్.షర్మిల తన తండ్రి,స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టిన రచ్చబండ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు.త్వరలో జరగబోవు దేశ సార్వత్రికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించాలని, తద్వారా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పీఠం అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మీనా కుమారి ,జనరల్ సెక్రెటరీ వి.వెంకట్రమణ, జిల్లా బీసీ నాయకులు చల్లా నాని.మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె .బాషా, వెంకటరమణ.సెక్రెటరీ అనంత చలపతి,రూరల్మండలఅధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,బుక్కా రాజశేఖర్ నాయక్,షేక్ అన్వర్ బాషా,బి.శరత్ కుమార్ రెడ్డి,సోమశేఖర్, పాలేటి,మహబూబ్ పీర్, టి.వి. రమణ,వై రవి,మహమ్మద్అలీ,మహమ్మద్రఫీ,సయ్యద్ ఖాసీం, అర్బాజ్, సయ్యద్, సోను,బయ్యారెడ్డి,మాచిరెడ్డి గారిపల్లి యువనాయకులు రమేష్,యువత ,మహిళా నాయకులు రిజ్వానా,ఆయేషా, ఈశ్వరమ్మ,దివ్య,పద్మ పాల్గొన్నారు.

# ఉద్యోగులను వంచించిన జగన్ సర్కార్

–యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎస్.ఓబుల్ రెడ్డి ఆరోపణ – చెవిలో పూలతో వినూత్న నిరసన




**కలసపాడు మేజర్న్యూస్ :** బద్వేల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులను అన్ని రకాలుగా జగన్ సర్కార్ వంచించిందని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్. ఓబుల్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం ఉదయం బద్వేలులోని ఆర్డీఓ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో చెవిలో పూలు పెట్టుకుని వినూత్నంగా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సర్కార్ అన్ని వర్గాల తో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులను కూడా వంచించిందని ఆరోపించారు. మాట తప్పను, మడమ తిప్పను, విశ్వసనీయత కోల్పోతే అధికారంలో కొనసాగను అనే జగన్ మాటలు నమ్మి, అధికారం కట్టబెడితే ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఉద్యోగులను అడుగడుగునా దగా చేశారని దుయ్యబట్టారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి అంతకంటే దుర్మార్గమైన జిపిఎస్ విధానాన్ని అమలు చేశాడని ఆరోపించారు. ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజీఎల్ఐ సొమ్ములను ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం తన అవసరాల కోసం వాడుకున్నదని విమర్శించారు. ఉద్యోగులు తాము కూడ బెట్టుకున్న సొమ్ముల నుండి రుణాలను పొందేదుకుసంవత్సరాలతరబడిఎదురు చూడాల్సి రావడం సిగ్గుచేటన్నారు. గత పీఆర్సీ, డిఏ, సరెండర్ లీవ్బకాయిలతోపాటు మెడికల్ రీయంబర్స్మెంట్లను చెల్లించిన పాపాన పోలేదన్నారు. బకాయిలపై యుటిఎఫ్ పోరాటం చేస్తుంటే ప్రావిడెంట్ ఫండ్ కు చెందిన కొన్ని బకాయిలను చెల్లించి బకాయిలన్నింటినీ చెల్లించామని ప్రచారం చేసుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 18 వేల కోట్ల పైబడి బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగుల పక్షపాతిగా ప్రకటించుకున్న ఈ ప్రభుత్వం నూతన పిఆర్సీ ని అమలు చేయక పోవడానికి గల ఆంతర్యమేమిటో తెలపాలన్నారు. తక్షణం పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30% మధ్యంతర భృతిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ సంక్షేమ పాలనలో ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బద్వేలు మండలఅధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, సహాధ్యక్షులు ఎం.నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య, పి.చక్రపాణి, పాలా శ్రీనివాసులరెడ్డి, పి.మస్తాన్ రెడ్డి, టి.శివప్రసాద్, కె.ఈశ్వరయ్య, ఓబన్న, డి.ప్రభాకర్ రాజు, లాజరయ్య, పి.సుబ్రహ్మణ్యం, పి.విశ్వనాథ రెడ్డి, య.నరేంద్ర, ఎం.బాబు, టి.సుబ్రమణ్యం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల గుండెచప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు

టిడిపి రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్



**మదనపల్లె,మేజర్న్యూస్ :** నిరుపేదల గుండెచప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.పట్టణంలోని రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు,అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్ తదితరులతో కలిసి స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసి,తెలుగువారి ఆత్మగౌరాన్ని ఎలుగెత్తి చాటాడని కొనియాడారు.నటుడుగా, ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆయన బొమ్మతో నాణేలను ముద్రించి సముచిత గౌరవం కల్పించిందన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ అధినేత నారా చంద్రబాబు నాయుడు,ఆయన తనయుడు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పరిశ్రమిస్తున్నారని వెల్లడించారు. అనంతరం ఎన్టీఆర్ అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పూల మురళి,శ్రీరాములు,హోటల్ శంకర, మహబూబ్ ఖాన్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరియర్ల చెల్లింపులో అలసత్వం వీడాలి - ఐఆర్ 30% ప్రకటించాలి

యుటిఎఫ్ డిమాండ్




**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు బాకీపడ్డ ఆర్థిక బకాయిల చెల్లింపులో అలసత్వం వీడాలని అలాగే ఐఆర్ 30% పి ఆర్ సి విడి విధానాలు పాత పెన్షన్ విధానం ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాళెం మహేష్ బాబు డిమాండ్ చేశారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహవీర్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు "చెవిలో పువ్వులతో" ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు సకాలంలో చెల్లిస్తానని,మెరుగైన పిఆర్సి ప్రకటిస్తానని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానని ఉద్యోగ ఉపాధ్యాయులు అడిగేవన్నీ న్యాయబద్ధమైన సమస్యలేనని, దేవుడి దయవల్ల మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చి,అధికారం చేపట్టి నాలుగున్నర ఏళ్లు పూర్తయి మరల ఎన్నికలు సమీపిస్తున్నా ఒక్క సమస్యను కూడా పరిష్కరించకుండా చెవిలో పూలు పెట్టారని అందుకోసం ఈరోజు మా చెవిలో పూలు పెట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. వృద్ధాప్యంలో భరోసాను కల్పించే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానన్న ముఖ్యమంత్రి మాట తప్పి మడమతిప్పి జిపిఎస్ అనే మరో దుర్మార్గపూరిత పెన్షన్ విధానాన్ని తీసుకురావడం భావ్యం కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు ఎ.శ్రీనివాసులు,ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, సిపిఎస్ కో-కన్వీనర్ అయ్యవారు రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, గాజులపల్లె గోపీనాథ్, పోతురాజు చంద్రశేఖర్, శివశంకర్,సమీర్ భాష, బత్తుల చంద్రశేఖర్,కిరణ్ కుమార్,మురళీధర్ రాజు, హమీద్,సూర్య కుమార్, సివిఎస్ఎన్ బాబు, జి వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయులు గంగన్న, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో విడత రుణమాఫీని డ్వాక్రా మహిళల అకౌంట్లో జమ

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

14వ వార్డు కౌన్సిలర్ విజయ నాయుడు



**పులివెందుల మేజర్న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న జగనన్న సర్కార్ హర్షం వ్యక్తం చేస్తున్న డ్వాక్రా మహిళలు, పులివెందుల డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానన్న ఇచ్చిన మాట మేరకు జగనన్న ప్రభుత్వం ప్రతి ఒక్క డాక్రా మహిళకు ఆస్త రూపంలో నాలుగో విడత రుణమాఫీని డ్వాక్రా మహిళల అకౌంట్లో జమ చేయడం జరిగిందని,ప్రభుత్వ ప్రతినిధిగా వైఎస్ఆర్పి నేత 14వ వార్డు కౌన్సిలర్ ఆలమూరు విజయకుమార్ నాయుడు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పాల్గొన్నారు

# బీమా ప్రీమియంలపై జీఎస్టీని పూర్తిగా తొలగించాలి

– ఇన్సూరెన్స్ పొదుపు మొత్తాలకు ప్రత్యేకంగా ఆదాయం పన్ను రాయితీ ఇవ్వాలి

– ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కడప ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్ లో సంతకాల సేకరణ కార్యక్రమం



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** 42 లక్షల కోట్ల రూపాయల నిల్వలతో ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద జీవిత బీమా సంస్థ ఎల్ఐసి అని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం కడప డివిజన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘు నాథరెడ్డి అన్నారు. 67వ జీవిత బీమా జాతీయకరణ దినం సందర్భంగా కడప, ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన ‘ సంతకాల సేకరణ కార్యక్రమం’ సందర్భంగా వారు మాట్లాడారు. ఎల్ఐసి ని ప్రభుత్వరంగ సంస్థగా మరింత బలోపేతం చేయాలని, బీమా ప్రీమియంలపై విధించిన జీఎస్టీ ని పూర్తిగా తొలగించాలని, ఇన్సూరెన్స్ పొదుపు మొత్తాలకు ప్రత్యేకంగా ఆదాయం పన్ను రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టి ప్రజల మద్దతు కూడగడుతున్నామని వారు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో 16.75% వృద్ధిరేటు సాధించిన, పాతిక సంవత్సరాల ప్రైవేటు కంపెనీల పోటీని తట్టుకొని మార్కెట్ లీడర్ గా నిలబడ్డ ఎల్ఐసి ని బలహీనపరిచే ఎలాంటి చర్యలను బీమా రంగ నియంత్రణ సంస్థ (ఐ ఆర్ డి ఎ), ప్రభుత్వం చేపట్టరాదని అన్నారు. పాలసీదారులకు సత్వర, సమర్ధ సేవలు అందించడానికి తాము పునరంగితమవుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. సంతకాల సేకరణకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేసిన వారిలో ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసుబ్బారెడ్డి, సిరికల్చర్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట రామరాజు, పెన్షనర్ల సంఘం నేతలు శంకరరావు, సుధీకర్, చంద్రశేఖర్ రెడ్డి, ఎల్ఐసి యూనియన్ల నేతలు అక్బర్, రాజు, అయ్యవారు రెడ్డి, కుమార్, జయచంద్ర, నరసయ్య, చిన్నయ్య, శీను, సుబ్బారెడ్డి, కిషోర్, ఖాన్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యంఎల్ఏతో యన్జిఓ క్యాలెండరు ఆవిష్కరణ



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు తాలూకా ఏపియన్ జి ఓ అసోసియేషన్ 2024 సంవత్సరం క్యాలెండరు( కాల నిర్ణయపట్టిక ) ను మైదుకూరు శాసనసభ్యులు శ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రొద్దుటూరులోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు.మైదుకూరు తాలూకా ఏపియన్ జిఓ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల చంద్రమౌళి, సెక్రటరీ మాచనూరు రాఘవయ్య తాలూకా కార్యవర్గం ఏర్పాటు చేసిన 2024 సంవత్సరం క్యాలెండరు ను శ్రీ ఎస్. రఘురామిరెడ్డి గారు ఆవిష్కరణ చేశారని మైదుకూరు తాలూకా అధ్యక్షులు, కార్యదర్శి చంద్రమౌళి, రాఘవయ్య లు తెలియజేశారు.ఈ సందర్భంగా యంఎల్ఏ రఘురామిరెడ్డి మాట్లాడుతూ తాలూకాలోని ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ఎప్పటికప్పుడు సానుకూలంగా స్పందించాలని, ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం అన్ని విషయాలలో సానుకూలంగా ఉన్నదని ఆయన యన్ జిఓ లకు తెలిపారు.ఈ సందర్భంగా మైదుకూరు తాలూకా అధ్యక్షులు, కార్యదర్శి, వారి కార్యవర్గం మైదుకూరులో ఉద్యోగులకు యన్ జి ఓ హెూమ్ లేదని, వెంటనే ఉద్యోగుల స్థలం కావాలని అడిగినవెంటనే యం ఎల్ ఏ సానుకూలంగా స్పందించి, వెంటనే స్థలం ఇప్పిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. కార్యవర్గం యంఎల్ ఏకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు, కార్యదర్శి, అసోసియేటెడ్ అధ్యక్షులు, కోశాధికారి,వారికార్యవర్గంయంఎల్ ఏకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపియన్జిఓ మైదుకూరు తాలూకా అధ్యక్షులు చంద్రమౌళి, కార్యదర్శి రాఘవయ్య,అసోసియేటెడ్ అధ్యక్షులు మల్లికార్జున,కోశాధికారి బాబు, ఉపాధ్యక్షులు ప్రభాకర్, రాజన్న, వారి కార్యవర్గం పాల్గొన్నారు.

# సామాజిక సమత సంకల్ప సభలో పులివెందుల వైకాపా నాయకులు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమ సమాజ స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయం



**పులివెందుల మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమ సమాజ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, లు పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ నగర నడిబొడ్డున 206 అడుగుల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ నేపథ్యంలో పులివెందల వైకాపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకి స్ఫూర్తిదాయకంగా నిలిచినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన నిలవడం జరిగిందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వారిని స్మరించుకుంటూ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు గొప్ప విషయంగా చరిత్రలో నిలిచిపోతుందని డాక్టర్ అంబేద్కర్ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృత నిశ్చయంతో పనిచేస్తూ, బడుగు బలహీన అనువారిన వర్గాల అభ్యున్నతికి ఆర్థికంగా మరియు రాజకీయంగా వారు ఎదుగుదలకు జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ కోఆప్షన్ చంద్రమౌళి పురుషోత్తం డేనియల్ మరియు ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయండి

–తాసిల్దార్‌కు వినతిపత్రం అందించిన సిపిఐ నాయకులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం పంచాయతీ సర్వే నెంబర్1008/2ఎ1 లో నివాసమున్న తిరుపతి కాలనీవాసులకు కోర్టు ఆర్డర్ డబ్ల్యూ పి 28454/2023ను అమలు చేయాలని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవులు వారి బృందంతో తాసిల్దార్ గంగయ్య కు వినతిపత్రం అందించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తిరుపతి రెడ్డి కాలనీవాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని 7 మంది తాసిల్దారులకు, నలుగురు ఆర్ ఐ లకు అర్జీలు ఇచ్చిన ఎటువంటి స్పందన లేకపోవడందౌర్భాగ్యమైన చర్య అన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం జరగాలని కొంతమంది రెవెన్యూ అధికారులు డబ్బులు కు ఆశపడి చేస్తున్న పనులు సరిగా లేక హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు.ఇప్పుడైనా రెవెన్యూ అధికారులు కొందరుదొంగసొసైటీ ల పేరుతో డబ్బులు వసూళు చేసుకుని అధికారులను ,కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై సివిల్ ,క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ అధికారులను కోరారు. అలాగే హైకోర్టు ఉత్తర్వులను రెవెన్యూ అధికారులు అమలు చేసి పేదలైన తిరుపతి కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సనమాల చెన్నయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులుసఫా,పిరయ్య శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఓబులేసు, శ్రీనివాసులు, చాంద్ బాషా, షరీఫ్, రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు చెవులో క్యాలిఫ్లవర్ పెట్టిన జగనన్న

యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన



**మైదుకూరు మేజర్న్యూస్ :** యూటీఎఫ్ ఆధ్వర్యంలో మైదుకూరు అంబేద్కర్ విగ్రహం ఎదుట చెవిలో క్యాలీఫ్లవర్ పెట్టి వినూత్న నిరసన చేయడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు వై రవికుమార్ మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి హామీలు ఇచ్చి అధికారం వచ్చిన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం లాగా కాకుండా సకాలంలో డి ఏ లు ఇస్తాం, పి ఆర్ సి ఇస్తాం ఆర్థిక బకాయిలు చెల్లిస్తాం సిపిఎస్ రద్దు చేస్తాం అని నమ్మబలికి ,117 జీ ఓ తో వేలాది పాఠశాలలు మూసివేత కారణం అయ్యాడని వేలాది ఉపాధ్యాయ పోస్టులు కనుమరుగు చేశాడని ఈ నాలుగు న సంవత్సర కాలంలో రివర్స్ పిఆర్సి ఇచ్చి పిఎఫ్ , ఏపీజిఎల్ఐ, ఆర్జిత సెలవులు, సరెండర్ లీవ్ చెల్లించకుండా ఉద్యోగ ఉపాధ్యాయులకు చెవులో క్యాలీఫ్లవర్ పెట్టాడని మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి ముఖ్యమంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో మొండి వైఖరి ప్రదర్శించి అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఆర్థిక బకాయిలు చెల్లించాలని లేకపోతే గద్దె దిగుతావా ఆర్థిక బకాయిల చెల్లిస్తావా అనె నినాదంతో పోయి తెలంగాణలో కే. సి .అర్ కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల సహా అధ్యక్షుడు రాము, శ్రీనివాసులు, రమణారెడ్డి, ప్రతాపరెడ్డి, పీ శ్రీనివాసులు, పోతులూరయ్య, తిరుపాలయ్య, వై శ్రీనివాసులు, సిడి బాషా , అన్వర్ హుస్సేన్ నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి తన పద్యాల ద్వారా ఒక దారి చూపిన మహనీయుడు శ్రీ యోగి వేమారెడ్డి

ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** విశ్వానికి ఒక వెలుగు చూపిన కవి ప్రపంచానికి తన పద్యాల ద్వారా ఒక దారి చూపిన మహనీయుడు యోగి వేమారెడ్డి అని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, పొద్దుటూరు మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గజ్జల వేమారెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం యోగి వేమారెడ్డి జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీయోగి వేమారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి, వేమారెడ్డి లు వేమన ప్రజాకవి సంఘసంస్కర్త “విశ్వదాభిరామ వినురవేమ” అనే మకుటంతో వేమన రాసిన పద్యాలు తెలుగువారికి సుపరిచితాలు, 1367-1478 మధ్యకాలంలో జీవించాడు వేమారెడ్డిఅనిఅన్నారు.సీపీబ్రౌన్ద్వారా1839లోపుస్తకరూపంలో తొలి సారిగాఆయనపద్యాలువెలుగులోకివచ్చాయి.పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి ప్రజల్ని మెప్పించాడు వేమారెడ్డి అని వారు తెలిపారు.అలాంటిగొప్పవ్యక్తివిగ్రహానికిపూలమాలవేసి నివాళులర్పించడం గర్వంగాఉంద న్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం సభ్యులు అమ్మిరెడ్డిరమణారెడ్డి(చిన్న)నగళ్లపాటిరఘునాథరెడ్డి, శశిధర్ రెడ్డి, వద్దిరెడ్డి శేఖర్ రెడ్డి,సుబ్బారెడ్డి, బొల్లవరం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

**నందలూరు మేజర్ న్యూస్:** మండలంలో విద్యుత్ మెయింటినెన్స్ పనుల కారణంగాశనివారంఉదయం 9గంటల నుండి సాయంత్రం 5.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డి ఈ ఈ మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూఒంటిమిట్ట 132 కెవి మరమ్మతులు నిర్వహిస్తుండడంతో మండలంలోని అన్ని సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతులునిర్వహించడంతోపాటువిద్యుత్తీగలకుఉన్న చెట్లను తొలగించడం జరుగుతుంది. కాబట్టి విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినది గా కోరారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలిన అభిమానులు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నేడు విజయవాడలో జరిగే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు రాష్ట్రం నలుమూలల నుంచి అంబేద్కర్ అభిమానులు రాజ్యాంగ పట్ల గౌరవం ఉన్న వ్యక్తులు భారతీయుల కలల సహకారం ఆయన 205 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఆయన పేరుతో 18. 18 ఎకరాల స్థలంలో 404.50కోట్ల వ్యయంతో ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహము నిర్మించి భారత రాజ్యాంగ నిర్మాతకు రాష్ట్ర ప్రభుత్వం ఘనమైన నివాళులు అర్పించింది భారీ విగ్రహాన్ని నెలకొల్పి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లోనే కాదు భారతదేశంలో కూడా ఇలాంటి ప్రత్యేకత కల్పించినటువంటి ఏకైక వ్యక్తిగా ముఖ్యమంత్రికి దక్కుతుందని ఆంధ్రప్రదేశ్లోని అంబేద్కర్ అభిమానుల అభిప్రాయం అంబేద్కర్ యొక్క కలల సహకారంచేయడంలోముఖ్యమంత్రిఒకఅడుగు ముందుకు వేశాడని షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్ తెగలు వర్గాల వారికి మంత్రివర్గంలోనూ శాసనసభలోనూ అత్యధిక సీట్లు కేటాయించి సామాజిక సాధికారత జగన్ తోనే సాధ్యమని ఆయననిరూపించారుభారతదేశంలోఏరాష్ట్రాలలోఅంబేద్కర్ పేరిట ప్రత్యేకంగాఇంతభారీస్థాయిలోవిగ్రహఆవిష్కరణచేసినపరిస్థితులు లేవుమొట్టమొదటి రాష్ట్రంగాఆంధ్రప్రదేశ్చరిత్రలోనిలిచిపోతుందనిచెప్పవచ్చుచిట్వేలి మండలంలోని భారీ స్థాయిలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు బయలుదేరారు



# గుండెపోటుతో ప్రముఖ న్యాయవాది మృతి



**మదనపల్లి మేజర్‌న్యూస్ :** గుండెపోటుతో ప్రముఖ న్యాయవాది మృతి చెందిన విషాదకర సంఘటన మదనపల్లిలోశుక్రవారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి వివరాలు.. పట్టణంలోనిప్రశాంతనగర్లో కాపురం ఉంటున్నప్రముఖ న్యాయవాది భరత్ భూషణ్ (50) గురువారం రాత్రి గుండెపోటుతో కుప్పకూలాడు. అతన్నికుటుంబీకులుఆసుపత్రికితరలించే లోపే కన్నుమూయడంతో భార్య పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపించారు. శుక్రవారం ఈ విషయం వెలుగులోకి రావడంతో బార్ అసోసియేషన్ తో పాటు స్థానిక న్యాయవాదులు మృతిని కుటుంబం వద్దకు చేరుకుని సొంత పని తెలియజేశారు

# 20న శ్రీ సీతారాముల కల్యాణోత్సవం..



**కడప మేజర్‌న్యూస్ :** కడప నగర పరిధిలోని రూకవారిపల్లె గ్రామంలో సచివాలయం వద్ద ఈ నెల 20న శనివారం ఉదయం 9:30 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నాము. అయోధ్యలో నూతన ఆలయంలో శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న శుభసందర్భంగా మా గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా ఆ రామయ్య దీవించాలని కోరు తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. పాలంపల్లె గ్రామంలోగల అత్యంత పురాతనమ్మైన శ్రీరామాలయం వద్ద పూజల అనంతరం ఆ పక్కనే ఏర్పాటు చేసిన వేదిక వద్దకు శ్రీ సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళతాము. తరువాతప్రత్యేకవేదికపైశ్రీసీతారాములకల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నాము. కల్యాణంఅనంతరంశ్రీరాముని పేరిట కల్యాణ విందు భోజనం ఏర్పాటు చేయనున్నాము. శ్రీరామ భక్తులందరూ ఈ కార్యక్రమానికి తప్పక హాజరై శ్రీ సీతారాముల కృపకు పాత్రులు కావాలని కోరుచున్నాము..

# భూ టైటిల్ విధానాన్ని రద్దు చేయాలి




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారంసిపిఐ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోపు కృష్ణప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న భూ సర్వే పేరుతో టైటిల్ లీడ్ జీవో నెంబర్ 27 రద్దు చేయాలని వీటి వలన ప్రస్తుతం తరతరాలుగా ఆర్వోఆర్ అడంగల్లు స్కెచ్ లేఔట్ వన్ బి టైటిల్ ఈపాస్ బుక్కు మొత్తం రద్దు చేసి ఒకే ఒక్క టైటిల్ విధానాన్ని తీసుకురావడం వలన రైతులు భూమికి దూరం అవుతారని తరతరాలుగా భూ సమస్యలు అటు రెవెన్యూ యంత్రాంగంలోనూ న్యాయవ్యవస్థలోనూ పెండింగ్లో ఉన్నాయని ప్రస్తుతం తీసుకొస్తున్న టైటిల్ విధానం వల్ల చదువు లేనటువంటి రైతులు రైతు కూలీలు దళితులు గిరిజనులు కవులు రైతులు అవగాహన లేక హైకోర్టుకెళ్లే స్తోమత లేకభూమికిదూరంఅవుతారనిఆయనప్రభుత్వాన్నిహెచ్చరించారు. సిపిఐ మండలకార్యదర్శికేఅంజనప్ప వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏ వేమ నారాయణ,ఆనంద్, ఉత్తన్న, భాస్కర, రమణ, వెంకటరమణ,జయశేఖర్, నరసింహులు, రామకృష్ణ, రామప్ప,గంగులప్ప పాల్గొన్నారు.